E69 NEWS
# తెలుగు గళం
సామాన్యుల గుండె చప్పుడు    జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
E69 NEWS ,తెలుగు గళం దినపత్రికలో
పని చేయుటకు నియోజకవర్గాలవారీగా
విలేకరులు కావలెను వాట్సప్ నెం:
9959812941-9949356387

PUBLISHED: TELANGANA సంపుటి : 01 సంచిక : 143 శుక్రవారం, మే 01, 2026 ఎడిటర్: రాయపర్తి భాను ప్రసాద్ పేజీలు: 08 వెల :05/-

## కవిత పార్టీ పేరు తెలంగాణ రక్షణ సేన

- ఆమోదించిన కేంద్ర ఎన్నికల సంఘం
- టీఆర్ఎస్ రాసిపెట్టి ఉందంటూ కవిత పోస్ట్


2లో

## తెలుగు రాష్ట్రాలకు చల్లటి కబురు

- తమిళనాడు మీదుగా మన్నార్ గల్ఫ్ వరకు ద్రోణి
- తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం


2లో



## రాష్ట్రంలో పెరుగుతున్న ఎండల తీవ్రత

- భారీగా పెరిగిన విద్యుత్ డిమాండ్
- అధికారులతో సమీక్షించిన డిప్యూటి సిఎం భట్టి
- కరెంట్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తరాదని ఆదేశం

**హైదరాబాద్,ఏప్రిల్ 30 :** రాష్ట్రంలో ఎండల తీవ్రత దృష్ట్యా పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను తట్టుకుని, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నిరంతరాయంగా కరెంట్ సరఫరా చేయడమే ప్రభుత్వ మిగతా2లో...

## జవాబుదారీతనం పెంచేందుకే సెంట్రలైజ్డ్ ప్రొక్యూర్‌మెంట్ విధానం

- విద్యార్థులకు సకాలంలో పాఠ్య సామగ్రి అందాలి
- వస్తువుల నాణ్యత విషయంలో రాజీపడొద్దు
- ప్రతి విద్యార్థి నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకోవాలి
- సంక్షేమ శాఖలపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,ఏప్రిల్ 30 :** విద్యార్థులకు అవసరమైన సామగ్రి అంతా సకాలంలో అందేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. దుస్తులు, నోటు పుస్తకాలు, ఇతర సామగ్రి సకాలంలో అందితే విద్యార్థులు చదువుపై పూర్తి స్థాయిలో శ్రద్ధ చూపుతారని సీఎం అన్నారు. విద్యా శాఖతో పాటు బీసీ, మైనారిటీ, గిరిజన సంక్షేమ శాఖలు, ఎస్సీ డెవలప్‌మెంట్ శాఖల పరిధిలోని విద్యా సంస్థల్లోని విద్యార్థులకు అందజేసే సామగ్రి సెంట్రలైజ్డ్ ప్రొక్యూర్‌మెంట్‌పై ముఖ్యమంత్రి గురువారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. గతంలో ఏ శాఖకు ఆ శాఖ ప్రొక్యూర్‌మెంట్, సరఫరా చేపట్టడంతో ఏకరూపత లోపించడంతో పాటు అనేక అక్రమాలు చోటుచేసుకునేవని... వాటిని అరికట్టేందుకు సెంట్రలైజ్డ్ ప్రొక్యూర్‌మెంట్ విధానాన్ని తీసుకువచ్చామని సీఎం మిగతా2లో...



## త్వరలో ట్రైబల్ వర్సిటి క్యాంపస్ నిర్మాణం

- రూ.7,823 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలు
- ప్రధాని పర్యటనపై కిషన్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్,ఏప్రిల్ 30 :** సమ్మక్క- సారలమ్మ ట్రైబల్ యూనివర్సిటీ క్యాంపస్ నిర్మాణ పనులు త్వరలో ప్రారంభించనున్నట్లు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. మే 10న హైదరాబాద్ పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ.. మిగతా2లో...

## యువ పోలీసుల చేతుల్లోనే పోలీస్ శాఖ ప్రతిష్ట

- ఫ్రెండ్లీ పోలీసింగ్ ప్రస్తుతం అత్యావశ్యకం
- వీడ్కోలు సన్మానంలో డిజిపి శివధర్ రెడ్డి
- కొత్త డిజిపి సివి ఆనంద్‌కు అభినందనలు



**హైదరాబాద్,ఏప్రిల్ 30 :** రాష్ట్ర డీజీపీ బి. శివధర్‌రెడ్డికి తెలంగాణ పోలీస్ అకాడమిలో ఘనమైన వీడ్కోలు లభించింది. గురువారం ఆయన రిటైర్డ్ అవుతున్న సందర్భ ంగా పోలీస్ అధికారులు ఆయనకు గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా శివధర్ రెడ్డి మాట్లాడుతూ..32 ఏళ్ల సుదీర్ఘకా లంలో ఎన్నో అనుభవాలు, అనుభూతులు మిగి లాయన్నారు. వృత్తిలో భాగంగా పలు సంస్క రణలు తీసుకొచ్చామన్నారు. మిగతా2లో...

## ఏపీ పదో తరగతి పరీక్ష ఫలితాలు విడుదల

● 85.25 శాతం ఉత్తీర్ణత నమోదు ● 87.90 శాతం ఉత్తీర్ణతతో బాలిలు టాప్ ● 96.07శాతంతో పార్వతీపురం మన్యం జిల్లా ఫస్ట్ ● ఫలితాలు విడుదల చేసిన మంత్రి లోకేశ్




**అమరావతి,ఏప్రిల్ 30 :** ఏపీ పదో తరగతి పరీక్ష ఫలితాలు విడుదల య్యాయి. గురువారం ఉదయం విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఫలితా లను ప్రకటించారు. టెన్త్ ఫలితాల్లో 85.25 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. గత ఏడాది 81.14 శాతం ఉత్తీర్ణతతో పోలిస్తే ఈసారి మెరుగైన ఫలితాలు వచ్చాయి. టెన్త్ ఫలితాల్లో బాలికలు ముందంజలో ఉన్నారు. బాలికలు 87.90 శాతం ఉత్తీర్ణత సాధించ గా.. బాలురు 82.68 శాతం ఉత్తీర్ణత పొందారు. ఈ ఏడాది ప్రభుత్వ పాఠశా లల్లో ఉత్తీర్ణత శాతం పెరిగింది. 72.8 నుంచి 78.39కి ఉత్తీర్ణత శాతం మిగతా2లో...

## సలహాదారుగా వి.హెచ్ నియామకం


2లో

## హైదరాబాద్ పోలీసుల 'వ్యూహం'.. దేశానికే దిక్సూచి


● ఢిల్లీని కదిలించిన ఆపరేషన్ ఆక్టోపస్ ఉన్నత స్థాయి సమీక్షకు దారితీసిన పోలీసుల తెగువ 'మ్యూల్' ఖాతాల వేటకు జాతీయ కార్యాచరణ ● రంగంలోకి ఐ4సీ, సీబీఐ, ఆర్బీఐ



**న్యూఢిల్లీ, ఏప్రిల్30 :** నగరం లో తమ పంజా విసురుతున్న సైబర్ నేరగాళ్ల అక్రమ సామ్రాజ్యాన్ని కూకటివేళ్లతో పెకిలించేం దుకు హైదరాబాద్ పోలీసులు ఎక్కుపెట్టిన 'ఆపరేషన్ ఆక్టోపస్' అస్త్రం ఇప్పుడు దేశవ్యాప్త సమరానికి దిక్సూచిగా మారింది. 32 మంది బ్యాంక్ అధికారులను నగర సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. నగర పోలీస్ యంత్రాంగం ప్రదర్శించిన అసమాన తెగువ, వ్యూహాత్మక చొరవ దేశ రాజధాని ఢిల్లీని కదిలించడమే కాక, కేంద్ర ప్రభుత్వం అత్యున్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించేలా ప్రేరేపించింది. డిజిటల్ ఆర్థిక మోసాల్లో కీలకమైన 'మ్యూల్' ఖాతాల అక్రమ చలామణీని ఛేదించడంలో హైదరాబాద్ పోలీసులు సాధిం చిన అద్భుత విజయాలను కేంద్ర ఆర్థిక సేవల విభాగం (డీఎఫ్ఎస్) ఒక ఆదర్శ నమూనాగా తీసుకుంది. ఈ నేపథ్యంలోనే కేంద్ర ఆర్థిక సేవల విభాగం కార్యదర్శి నేతత్వంలో ఢిల్లీలో గురువారం జరిగిన కీలక సమావేశం.. సైబర్ నేరాల నియంత్రణలో ఒక నవశకానికి నాంది పలికింది. హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ పాల్గొన్నారు. ముఖ్యంగా అమాయకుల పేరిట తెరిచే మ్యూల్ ఖాతాలను మిగతా 2లో...

## 20పైగా అంశాలకు కేబినేట్ ఆమోదం

- ఢిల్లీలో రూ.124.50 కోట్లతో కొత్త ఏపీ భవన్ నిర్మాణం
- క్వాంటం వ్యాలీ ట్విన్ టవర్ల నిర్మాణానికి రూ.1,208 కోట్లు
- మార్క్‌ఫెడ్‌కు రూ.1800 కోట్ల రుణం పొందేందుకు గ్యారెంటీ
- ల్యాండ్ పూలింగ్ స్కీమ్ నిబంధనల్లో సవరణ



2లో

## శ్రామిక వర్గానికి ఎప్పుడూ అండగా ఉన్నాం

●కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్నాం
●మేడు శుభాకాంక్షలు తెలిపిన సిఎం రేవంత్



**హైదరాబాద్,ఏప్రిల్ 30 :** మే డే సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి కార్మిక వర్గానికి ప్రత్యేకంగా అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా ప్రభుత్వ పాలనలో కార్మిక వర్గ స్ఫూర్తితో ముందుకు వెళుతున్నట్టు పేర్కొన్నారు. తమ ప్రభుత్వ పాలనలో కార్మికులకు సముచిత గౌరవం లభిస్తుందని స్పష్టం చేశారు. శ్రామికులే తమ ప్రభుత్వ అభివృద్ధిలో అసలైన భాగస్వామ్యులని... రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే నూతన పారిశ్రామిక విధానం శ్రామికుల అభ్యున్నతికి దోహదపడుతుందని చెప్పారు. మిగతా2లో...

# తెలుగు రాష్ట్రాలకు చల్లటి కబురు

**హైదరాబాద్/అమరావతి,ఏప్రిల్ 30 :** తెలుగు రాష్ట్రాల్లో ఎండలు దంచికొడుతున్న నేపథ్యంలో వాతావరణ శాఖ ఉపశమనం కలిగించే వార్త చెప్పింది. ద్రోణి ప్రభావంతో అటు ఆంధ్రప్రదేశ్, ఇటు తెలంగాణలోని పలు ప్రాంతాల్లో వచ్చే మూడు రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈదురు గాలులు సహా పిడుగులతో కూడిన జల్లులు కురుస్తాయని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. అమరావతి వాతావరణ కేంద్రం ప్రకారం.. దక్షిణ అంతర్గత కర్ణాటక నుంచి తమిళనాడు మీదుగా మన్నార్ గల్ఫ్ వరకు సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ. ఎత్తులో ద్రోణి విస్తరించి ఉంది. ఫలితంగా.. ఏపీలోని దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో మూడు రోజుల పాటు అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశముంది. గురువారం తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా పిడుగులతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే ఛాన్స్ ఉంది. ఈ నేపథ్యంలో గంటకు 50- 60 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశ ముంది. శుక్ర, శనివారాల్లో పలు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురవడం సహా గంటకు సుమారు 40 - 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే ఛాన్స్ ఉంది. ఈ నేపథ్యంలో వేడి, తేమ సహా అసౌకర్యమైన వాతావరణ పరిస్థితులు ఏర్పడనున్నట్లు సమాచారం. హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకా రం.. ద్రోణి/వాయు అస్థిరత ఇప్పుడు దక్షిణ అంతర్గత కర్ణాటక నుంచి తమిళనాడు మీదుగా మన్నార్ గల్ఫ్ వరకు సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ. ఎత్తులో విస్తరించి ఉంది. అంతర్గత మహారాష్ట్ర సహా దానిని ఆనుకుని ఉన్న తెలంగాణపై సముద్ర మట్టానికి 3.1 కి.మీ. ఎత్తులో ఒక ప్రతిచక్రవాత వలయం ఏర్పడింది. దీంతో రానున్న మూడు రోజుల్లో కొన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉంది. రాష్ట్రంలో రానున్న మూడు రోజులలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు దాదాపు ఇదే స్థాయిలో కొనసాగే అవకాశం ఉంది.ఇదిలావుంటే తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మండిపోతున్నాయి. హైదరాబాద్, వరంగల్, ఆదిలాబాద్, విశాఖ, విజయవాడ, నెల్లూరు వంటి ప్రాంతాల్లో ఎండలు దంచికొడుతున్నాయి. తెలంగాణలో వడదెబ్బ మృతుల సంఖ్య పెరిగిపోతోంది. పగలంతా ఎండ కొడుతుండగా.. సాయంత్రం మాత్రం అక్కడక్కడా వర్షాలు కురుస్తున్నాయి. మరోవైపు గురు, శుక్రవారాల్లో అక్కడక్కడా తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ చెబుతోంది. ఏపీలోనూ పిడుగులతో కూడిన వర్షాలు కురిసే సూచనలు కనిపిస్తున్నాయని అధికారులు తెలిపారు.

# జవాబుదారీతనం పెంచేందుకే సెంట్రలైజ్డ్ ప్రొక్యూర్‌మెంట్ విధానం

(మొదటి పేజీ తరువాయి)

రేవంత్ రెడ్డి తెలిపారు. గతంలో దుస్తులు, నోటు పుస్తకాలు, ట్రంక్ పెట్టెలు, ఇతర సామగ్రి సరఫరాకు సంబంధించి ఏ శాఖకు ఆ శాఖ చేపట్టడంతో అవకతవకలకు ఆస్కారం ఉండేదన్నారు. అటువంటి అవకతవకలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని సీఎం స్పష్టం చేశారు. సెంట్రలైజ్డ్ ప్రొక్యూర్‌మెంట్ విధానంతో జవాబుదారీతనం పెరుగుతుందని సీఎం అన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చేందుకు ప్రయత్నం చేస్తుందని... సరఫరాదారుల ప్రయోజనాలు కాపాడేందుకు కాదన్నారు. విద్యార్థులకు అందజేసే నోటు పుస్తకాలు, ట్రంక్ పె÷-టటెలు, ప్లేట్లు, గ్లాసులు, ట్రాక్ షూట్లు, బెడ్ షీట్లు, స్కూల్ బ్యాగ్లు, ఐడీ కార్డులు, యూనిఫాంలు అన్నీ నాణ్యమైనవే ఉండాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. నాణ్యతతో పాటు సకాలంలో అందడంపైనా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. జూన్ 15 నాటికి విద్యార్థులకు అవసరమైన సామగ్రి అంతా అందాలని, అలా అందగానే సరఫరాదారులకు చెల్లింపులు పూర్తి చేస్తామని సీఎం తెలిపారు. విద్యార్థులకు అందజేసే వస్తువులకు సంబంధించి మండల స్థాయిలో ఒక నోడల్ అధికారిని నియమించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. అక్కడి నుంచి క్షేత్ర స్థాయిలో గ్రామాల్లోని పాఠశాలలు, హాస్టళ్లకు వస్తువులు సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని, సరఫరాకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు తీయించాలన్నారు. ప్రతి విద్యార్థికి వారికి అవసరమైన సామగ్రి అంతా అందిందా లేదా అనే దానిని చెక్ చేసుకోవాలని సీఎం ఆదేశించారు. నోటు పుస్తకాలు, యూనిఫాం, ఇతర సామగ్రి క్వాలిటీ... వాటిని అందుకున్న తర్వాత వారి భావాలను తెలియజేసేం దుకు విద్యార్థుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని సీఎం సూచించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, విద్యాశాఖల మధ్య సమన్వయానికి ఒక కమిటీని నియమించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. సమీక్షలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి షఫీఉల్లా, బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి బాల మాయా దేవి, సెర్ప్ సీఈవో దివ్య, ఉన్నత విద్యా శాఖ కమిష నర్ శ్రీదేవసేన, పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ డాక్టర్ నవీన్ నికోలస్, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి సంతోష్, బిసి కార్యదర్శి బి.సైదులు పాల్గొన్నారు.

# అక్రిడేషన్ కార్డులను అందచేసిన పొంగులేటి

## అర్హులందరికీ అందచేస్తామని ప్రకటన

**హైదరాబాద్,ఏప్రిల్ 30 :** జర్నలిస్టులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న కొత్త అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ పక్రియ ఎట్టకేలకు ప్రారంభమైంది. గురువారం హైదరాబాద్ హిమాయత్ నగర్‌లోని స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జర్నలిస్టులకు ఈ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు అందజేస్తామని, ఇందులో ప్రభుత్వానికి ఎలాంటి రెండో ఆలోచన లేదని స్పష్టం చేశారు. ఒకవేళ కార్డు పొందిన తర్వాత ఎవరైనా సంస్థ మారితే, ఆ సమాచారాన్ని అధికారులకు తెలియజేస్తే వారి



కార్డులను తొలగించబోమని భరోసా ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో అక్రిడిటేషన్ల సంఖ్య 32 వేల నుండి 35 వేల మధ్య ఉండేదని, తమ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జీవోల వల్ల సుమారు 46 వేల మందికి లబ్ధి చేకూరుతుందని తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర స్థాయి కార్డుల్లో 2500 మందికి క్లియరెన్స్ ఇచ్చామని, జిల్లా స్థాయి కార్డుల మంజూరుపై అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశామని చెప్పారు. రాబోయే 15 రోజుల్లో అర్హులందరికీ కార్డుల మంజూరు పూర్తి చేస్తామని మంత్రి ప్రకటించారు. కొత్త దరఖాస్తులకు ఒక గడువు నిర్ణయించాల్సిన అవసరం ఉందని మంత్రి అభిప్రాయపడ్డారు. ఖచ్చితమైన సంఖ్య తెలిస్తే, దాని ఆధారంగా జర్నలిస్టుల కోసం మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు ప్రభుత్వం సానుకూల నిర్ణయాలు తీసుకుంటుందని పేర్కొన్నారు. పాత కార్డుల గడువు ముగియడంతో, యుద్ధ ప్రాతిపదికన కొత్త కార్డుల జారీని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉందని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు.

# హైదరాబాద్ పోలీసుల 'వ్యూహం'.. దేశానికే దిక్సూచి

(మొదటి పేజీ తరువాయి)

నేరగాళ్లు ఎలా వినియోగించు కుంటున్నారో పక్కా ఆధారాలతో సహా బహిర్గతం చేయడంతో కేంద్రం అప్రమత్తమైంది. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ అందించిన క్షేత్రస్థాయి నివేదికల ఆధారంగా ఐ4సీ, సీబీఐ, ఆర్బీఐ వంటి అగ్రశ్రేణి సంస్థలతో పాటు వివిధ బ్యాంకుల ఉన్నతాధి కారులతో కేంద్రం ప్రత్యేక సమీక్ష నిర్వహిం చింది. ఈ భేటీలో హైదరాబాద్ పోలీసుల పనితీరును ప్రత్యేకంగా కొనియాడడమే కాకుండా, ఇక్కడి విజయవంతమైన మోడల్‌ను దేశమంతటా అమలు చేయాలని నిర్ణయించింది.
నేరగాళ్ల వేటలో మరింత వేగం పెంచేందుకు 'మ్యూల్ హంటర్. ఏఐ' అనే కత్రిమ మేధస్సు సాధనాన్ని తక్షణమే వినియో గంలోకి తీసుకు రావాలని ఆర్బీఐ బ్యాంకులకు కీలక ఆదేశాలు జారీ చేసింది. సమన్వయ లోపం లేకుండా పోలీసులు, బ్యాంకులు రియల్ టైం డేటాను పంచుకో వాలని, ఎస్ఎల్బీసీల ద్వారా ప్రజల్లో విస్తత అవగా హన కల్పించాలని ఈ సమావేశం దిశానిర్దేశం చేసింది.

హైదరాబాద్ పోలీస్ యంత్రాంగం ప్రదర్శించిన ఈ కార్యదక్షత మిగిలిన రాష్ట్రాలకు స్ఫూర్తిదాయ కమని కేంద్ర అధికారులు అభిప్రాయ పడ్డారు.

వెరసి, హైదరాబాద్ పోలీసుల అలుపెరగని పోరాటం ఇప్పుడు దేశవ్యాప్త సైబర్ భద్రతకు ఒక కొత్త మార్గదర్శిగా నిలు స్తూ, మోసగాళ్ల ఆట కట్టించేందుకు యావత్ యంత్రాంగాన్ని సన్నద్ధం చేసింది.

# 20పైగా అంశాలకు కేబినేట్ ఆమోదం

**అమరావతి,ఏప్రిల్ 30 :** ఉద్యోగ, మౌలిక వసతులు, వ్యవసాయం, పట్టణాభివృద్ధి, పెట్టుబడుల వంటి అంశాలపై క్యాబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన దాదాపు మూడున్నర గంటలపాటు సమావేశమైన మంత్రివర్గం.. దాదాపు 20కిపైగా అజెండా అంశాలకు ఆమోదం తెలిపింది. అనంతరం మంత్రి పయ్యావుల కేశవ్.. క్యాబినెట్ నిర్ణయాలను మీడియాకు వెల్లడించారు. ఢిల్లీలో 11.5 ఎకరాల్లో రూ.124.50 కోట్లతో కొత్త ఏపీ భవన్ నిర్మాణానికి మంత్రివర్గం పచ్చజెండా ఊపిందన్నారు. మున్సిపాలిటీలకు చెందిన ఆస్తుల లీజ్ రెన్యువల్, అద్దె నిర్ణయ విధానాల సవరణలకు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థల్లో మ్యుటేషన్ ఛార్జీలను ఒకే విధంగా అమలు చేసే చట్టసవరణ ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. ఢిల్లీలోని ఏపీ భవన్‌లో అడ్వకేట్స్ ఆన్ రికార్డ్ కార్యాలయంలో ఆఫీస్ మేనేజర్ పోస్టును సెక్షన్ ఆఫీసర్‌గా అప్‌గ్రేడ్ చేసే ప్రతిపాదనకు ఆమోద ముద్ర వేసింది. రామాయపట్నంలో నిర్మిస్తున్న గ్రీన్‌ఫీల్డ్ పోర్ట్ ప్రాజెక్టు నిర్మాణ పనులకు రూ.354 కోట్ల మేర పాలనా అనుమతులకు అంగీకారం తెలిపింది. ఏపీ మార్క్‌ఫెడ్‌కు రూ.1800 కోట్ల రుణం పొందేందుకు ప్రభుత్వ గ్యారంటీ ఇచ్చే ప్రతిపాదనకు ఆమోద ముద్ర వేసింది. అమరావతిలో క్వాంటం వ్యాలీ ట్విన్ టవర్ల నిర్మాణానికి రూ.1,208 కోట్ల వ్యయానికి అంగీకారం తెలిపింది. స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ 2000 బ్యాచ్‌కు చెందిన 385 మంది కానిస్టేబుళ్లను హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతికి పచ్చజెండా ఊపింది. హైకోర్టు, జిల్లా న్యాయస్థానాల్లో 21 కొత్త పోస్టులు సృష్టించేందుకు అంగీకారం తెలిపింది.

రూ.2,540 కోట్లతో అమరావతిలో పలు అభివృద్ధి పనులు చేపట్టాలని కేబినెట్ నిర్ణయించింది. కృష్ణానది ఫ్లడ్ ప్రొటెక్షన్ పనులతో పాటు అమరావతిలోని సచివాలయం గ్లాస్ క్లాడింగ్ పనులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ల్యాండ్ పూలింగ్ స్కీమ్ నిబంధనల్లో సవరణలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. పోలవరం ప్రాజెక్ట్ బాధితులకు గృహ యూనిట్ ఖర్చు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. అసెంబ్లీ పరిసరాల్లో సివిల్ వర్క్స్ కోసం రూ.798 కోట్ల ప్రణాళికతో పాటు ఉండవల్లి జోన్‌లో మౌలిక వసతుల కోసం రూ.580 కోట్ల ప్రణాళికకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది.

# శ్రామిక వర్గానికి ఎప్పుడూ అండగా ఉన్నాం

(మొదటి పేజీ తరువాయి)

కార్మికుల శ్రేయస్సు, సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందన్నారు. మే డే స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే అసంఘటిత రంగంలో పని చేస్తున్న గిగ్ వర్కర్ల కోసం రూ. 5 లక్షల ప్రమాద బీమా అమలు చేశామన్నారు. తెలంగాణ గిగ్, ఎ÷-లాట్ ఫాం వర్కర్స్ సంక్షేమ బిల్లు తీసుకువచ్చినట్టు తెలిపారు. కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల ద్వారా లక్షలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తున్నదని సీఎం పేర్కొన్నారు. ఏళ్ల తరబడి ప్రభుత్వ శాఖల్లో పెండింగ్ లో ఉన్న కారుణ్య నియామకాలను భర్తీ చేయడం జరిగిందన్నారు. రాష్ట్రాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తూ దేశానికే తలమానికంగా ఉన్న సింగరేణి కార్మికులకు, దసరా, దీపావళి పండుగలకు ముందే బోనస్ చెల్లించడం జరిగిందన్నారు. సింగరేణి చరిత్రలో తొలిసారిగా కాంట్రాక్ట్ కార్మికులకు రూ. 5 వేలు చొప్పున బోనస్ ఇచ్చినట్టు గుర్తు చేశారు. దాంతోపాటు, పలు బ్యాంకుల సహకారంతో కార్మికులకు కోటి రూపాయల బీమా సౌకర్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించినట్టు వివరించారు. గల్ఫ్ దేశాల్లో పని చేసే తెలంగాణ కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. తెలంగాణ కార్మికులు ఆయా దేశాల్లో ఏ కారణంతో మరణించినా.. వారి కుటుంబ సభ్యులకు రూ.5 లక్షల ఆర్థిక సాయం అందించడం జరుగుతుందన్నారు.

# త్వరలో ట్రైబల్ వర్సిటీ క్యాంపస్ నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

రూ.7,823 కోట్ల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభిస్తారని చెప్పారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో కేంద్రమంత్రి ఈమేరకు మీడియాతో మాట్లాడారు. 'హైదరాబాద్‌లో పెట్రోలియం ఉత్పత్తులకు సంబంధించి టెర్మినల్‌ను ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు. మహబూబ్‌నగర్‌లో రూ.3,175 కోట్ల విలువైన జాతీయ రహదారి పనులకు వర్చువల్‌గా శ్రీకారం చుట్టనున్నారు. హఫీజ్‌పేట, జోగులాంబ రైల్వేస్టేషన్లను, కాజీపేట- విజయవాడ మధ్య మూడో రైల్వే లైన్‌ను ప్రారంభించనున్నారు. రాష్ట్రంలో రూ.85 వేల కోట్ల రైల్వే ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయి. హైదరాబాద్-యాదగిరిగుట్ట ఎంఎంటీఎస్ పనులు ప్రారంభమయ్యాయి. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌ను అభివృద్ధి చేస్తున్నాం. 2030 నాటికి రూ.9 లక్షల కోట్ల విలువైన టెక్స్‌టైల్ ఉత్పత్తులను ఎగుమతి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాం అని కిషన్‌రెడ్డి తెలిపారు.

# ఏపీ పదో తరగతి పరీక్ష ఫలితాలు విడుదల

(మొదటి పేజీ తరువాయి)

పెరిగింది. వాట్సాప్ 'మన మిత్ర' సేవ ద్వారా 9552300009కు మెజేజ్ పంపి ఫలితాలను తెలుసుకోవచ్చు. టెన్త్ ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు మంత్రి లోకేశ్ అభినందనలు తెలియజేశారు. 'మీ కృషి, అంకితభావం ఫలించాయి. ఫెయిల్ అయిన విద్యార్థులు నిరాశ చెందవద్దు. ఇది ఒక పరీక్ష మాత్రమే. మళ్లీ ధైర్యంగా ప్రయత్నించండి. మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల అభివృద్ధికి పూర్తి మద్దతు ఇస్తుంది' అని లోకేశ్ పేర్కొన్నారు.మొదటి స్థానంలో పార్వతీపురం మన్యం జిల్లా - 96.07శాతం ఉత్తీర్ణత సాధించగా, రెండో స్థానంలో డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ 95.85శాతం ఉత్తీర్ణత సాధించింది. మూడో స్థానంలో విజయనగరం - 91.08శాతం, చివరి స్థానంలో అల్లూరి సీతారామరాజు జిల్లా - 57.12శాతం ఉత్తీర్ణత సాధించాయి. జిల్లాల వారీగా ఉత్తీర్ణత వివరాలు ఇలావున్నాయి. కర్నూలు జిల్లా - 71.08,విశాఖపట్నం - 89.51,గుంటూరు - 88.89,తూర్పు గోదావరి - 88.49, కృష్ణా జిల్లా- 88.06, ఎన్టీఆర్ జిల్లా -87.91,నెల్లూరు - 87.37,అనంతపురం - 77.17, చిత్తూరు- 76.69 శాతం ఉత్తీర్ణత సాధించాయి. మొత్తం హాజరైన విద్యార్థులు - 6,18,131కాగా, ఉత్తీర్ణులైన విద్యార్థులు - 5,26,954 పాసయ్యారు. రీకౌంటింగ్ / రీ-వెరిఫికేషన్: ఫలితాలపై అసంతృప్తి ఉన్న విద్యార్థులు మే 1 నుంచి మే 7వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. రీకౌంటింగ్‌కు సబ్జెక్టుకు రూ.500, రీ-వెరిఫికేషన్‌కు రూ.1,000 ఫీజు చెల్లించాలి. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీని పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించని వారి కోసం మే 25 నుంచి జూన్ 4 వరకు సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నారు. అపరాధ రుసుము లేకుండా మే 9 వరకు, రూ.50 అపరాధ రుసుముతో మే 10 నుంచి మే 25 వరకు పరీక్ష ఫీజు చెల్లించవచ్చు. స్జబెక్టు వారీగా మార్కుల మెమోలు నాలుగు రోజుల్లో అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయని అధికారులు తెలిపారు.

# సలహాదారుగా విహెచ్ నియామకం

**హైదరాబాద్,ఏప్రిల్ 30 :**
తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావును రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా నియమించింది. క్యాబి నెట్ హోదా కల్పించి, వీహెచ్‌ను సలహాదారుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మరోవైపు డీజీపీగా పదవీ విరమణ చేసిన బత్తుల శివధర్‌రెడ్డిని ప్రభుత్వం రాష్ట్ర భద్రతా సలహాదారుగా నియమించింది.

# రాష్ట్రంలో పెరుగుతున్న ఎండల తీవ్రత

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాన లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా పెరుగుతున్న విద్యుత్తు డిమాండ్ నేపథ్యంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రజాభవన్‌లో విద్యుత్ సరఫరా పై ఇంధన శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు.రాష్ట్రంలో భానుడి భగభగలకు తోడు ఇళ్లు, కార్యాలయాల్లో ఏసీలు, కూలర్ల వాడకం విపరీతంగా పెరిగిందని అధికారులు మంత్రికి వివరించారు. దీనికి వ్యవసాయ అవసరాలు కూడా తోడవడంతో గ్రిడ్‌పై ఒత్తిడి పెరుగుతోందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా విద్యుత్ మార్కెట్‌పై ఒత్తిడి ఉన్నప్పటికీ, రాష్ట్ర అవసరాలకు ఏమాత్రం లోటు రాకుండా పవర్ ఎక్స్ఛేంజీల ద్వారా అదనపు విద్యుత్ కొనుగోళ్లు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఆసుపత్రులు, తాగునీటి సరఫరా పథకాలు మరియు అత్యవసర సేవలకు విద్యుత్ అంతరాయం కలగకుండా నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. రాష్ట్రంలో అందుబాటులో ఉన్న విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని, జల విద్యుత్ ఉత్పత్తిని సమర్థంగా నిర్వహించాలని సూచించారు. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉన్నందున, అన్ని విద్యుత్ సంస్థలు సమన్వయంతో పనిచేస్తూ ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని వివరించారు. రాష్ట్ర విద్యుత్ వ్యవస్థ స్థిరంగా ఉందని, ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొనేందుకు తగిన ఏర్పాట్లు చేశామని అధికారులు మంత్రికి హామీ ఇచ్చారు. పరిస్థితిని నిశితంగా పర్యవేక్షించాలని, అన్ని వర్గాల వినియోగదారులకు నమ్మకమైన, నాణ్యమైన విద్యుత్ సరఫరాను కొనసాగించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించడమే ప్రభుత్వ అగ్ర ప్రాధాన్యమని స్పష్టం చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, క్షేత్రస్థాయి సిబ్బందిని నిరంతరం అప్రమత్తంగా ఉంచాలని ఆదేశించారు.

# కవిత పార్టీ పేరు తెలంగాణ రక్షణ సేన

**హైదరాబాద్,ఏప్రిల్ 30 :** 'తెలంగాణ రక్షణ సేన' పేరును కేంద్ర ఎన్నికల సంఘం ఆమోదించింది. ఆమె పెట్టుకున్న పేర్ల ఆధారంగా ఈ పేరును ఖరారు చేసింది. దీనిపై కవిత హర్షం వ్యక్తం చేశారు. 'ఈసీ నిబంధనలకు అనుగుణంగా జనవరిలో మొత్తం ఐదు పేర్లతో దరఖాస్తు చేసుకున్నాం. మూడో ప్రాధాన్యంగా ఇచ్చిన పేరును ఈసీ ఆమోదించింది. టీఆర్ఎస్.. నాకు రాసిపెట్టి ఉందేమో! రెండు దశాబ్దాలుగా తెలంగాణ సాంస్కృతిక పరిరక్షణ, పునరుజ్జీవం కోసం చేస్తున్న కృషిని కొనసాగిస్తా. రాష్ట్ర అస్తిత్వ పరిరక్షణెళి ధ్యేయంగా అంకితభావంతో పనిచేస్తా' అని కవిత 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. ఈ నెల 25న కవిత ప్రకటించిన రాజకీయ పార్టీ 'టీఆర్ఎస్'కు కేంద్ర ఎన్నికల సంఘం ఆమోదముద్ర వేసిన విషయం తెలిసిందే. తెలంగాణ రాష్ట్ర సేన బదులు 'తెలంగాణ రక్షణ సేన' పేరును ఆమోదించింది. టీఆర్ఎస్ పార్టీకి అనుమతిస్తూ బంజారాహిల్స్‌లోని కవిత నివాసంలో ఎన్నికల సంఘం అధికారులు ఆమెకు లేఖ అందజేశారు. పార్టీ పేరుపై పత్రికల్లో ప్రకటన ఇవ్వాలని కవితకు ఈసీ సూచించింది. అదేవిధంగా కొత్త పార్టీ పేరుపై అభ్యంతరాలుంటే 30 రోజుల్లోపు తమ దృష్టికి తీసుకురావాలని తెలిపింది.

# యువ పోలీసుల చేతుల్లోనే పోలీస్ శాఖ ప్రతిష్ట

(మొదటి పేజీ తరువాయి)

పోలీసింగ్ విధానంలో నేడు అనేక మార్పులు చోటు చేసుకున్నాయని, యువ పోలీస్ అధికారులు డిపార్ట్‌మెంట్‌కు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పోలీస్ విభాగం పీపుల్స్ ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రస్తుత సిటిజన్స్‌కు ఫ్రెండ్లీ పోలీసింగ్ అవసరమన్నారు. సర్వీసులో తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కాగా, పదవీ విరమణ పొందిన శివధర్ రెడ్డికి నూతన డీజీపీగా నియామకమైన సీవీ ఆనంద్ అభినందనలు తెలిపారు. ఆయన ఉద్యోగ జీవితంలో ఎన్నో సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని పలు సంస్కరణలు తీసుకొచ్చారని ప్రశంసిచారు. తన సూచనలు, సలహాలు తీసుకునేందుకు తాను సిద్ధమేనని సీవీ ఆనంద్ తెలిపారు. 1970, 1980లో పోలీసుల పరిస్థితులు వేరని.. ఇప్పుడు పని చేస్తున్న పోలీస్ సిబ్బంది పరిస్థితులు వేరన్నారు. గతం కంటే ఇప్పుడున్న పోలీసింగ్‌లో చాలా మార్పులు వచ్చాయని అన్నారు. పోలీస్ విభాగం పీపుల్స్ ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రస్తుత సిటిజన్స్‌కు ఫ్రెండ్లీ పోలీసింగ్ అవసరమన్నారు.

తెలుగు గళం

శుక్రవారం,
మే 01 2026



## దేవాలయ భూ కబ్జాదారులను వెంటనే అరెస్టు చేయాలి విశ్వహిందూ పరిషత్ డిమాండ్

**స్టేషన్ ఘనపూర్ ఏప్రిల్ 29(తెలుగుగళం) న్యూస్**



స్టేషన్ ఘనపూర్ లో ఉన్న శ్రీ తిరుమలనాధ దేవాలయ భూమి సర్వేం ెంబర్ 641 లో గల దేవాదాయ శాఖ భూమిని కొంతమంది అక్రమార్కులు అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు కావున ఆ యొక్క సంబంధిత ఎండోమెంట్ అధికారి నిర్లక్ష్యం కారణంగా దేవాలయ భూములు భహులా అంతస్తులు వెలసి అన్యామతస్సులు బిల్డింగులు కట్టుకొని వ్యాపారాలు చేస్తున్నారు కా ఆ యొక్క భూమిని పరిరక్షించాలి అక్రమార్కుల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి లేని ఎడల హిందూ సంఘాల ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళన చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో సదానంద చారి విశ్వహిందూ పరిషత్ స్టేషన్ ఘనపూర్ మండల అధ్యక్షులు,
ముక్క స్వామి, శివాజీ సేన జనగామ జిల్లా అధ్యక్షులు,సాధం మదన్ మోహన్ యాదవ్
శివాజీ సేన జిల్లా ఉపాధ్యక్షులు,కొలిపాక లక్ష్మణ్,
హిందూ వాహిణిమంగ శ్రీకాంత్, హిందూ వాహిణి
దామెర వంశీ హిందూ వాహిణితదితరులు పాల్గొన్నారు.

## మహిళా కానిస్టేబుల్ సంగీత కుటుంబానికి టీఆర్పీ నేత పరామర్శ

**- నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని రవి పటేల్ డిమాండ్**



**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి**

భూపాలపల్లి పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ, ఇటీవల ఆత్మహత్యకు పాల్పడిన సాధు సంగీత ముదిరాజ్ కుటుంబాన్ని తెలంగాణ రాజ్యాధికార పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ గురువారం పరామర్శించారు. హనుమకొండలోని వారి నివాసానికి వెళ్లిన ఆయన,సంగీత చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ క్లిష్ట సమయంలో రాజ్యాధికార పార్టీ అండగా ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు. అనంతరం రవి పటేల్ మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో రక్షణ కల్పించాల్సిన మహిళా కానిస్టేబుల్‌కే భద్రత లేకపోవడం అత్యంత విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక బీసీ సామాజిక వర్గానికి చెందిన మహిళా అధికారి ప్రాణాలు కోల్పోయి ఇన్ని రోజులు గడుస్తున్నా, నిందితులను అరెస్ట్ చేయకపోవడం పోలీస్ వ్యవస్థ వైఫల్యమేనని ఆయన విమర్శించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉన్నప్పటికీ, బాధ్యులు ఇంకా స్వేచ్ఛగా తిరగడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సంగీత ఆత్మహత్యకు కారకులైన వారిని వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని, బాధిత కుటుంబానికి ప్రభుత్వం ఆర్థికంగా అండగా నిలవాలని ఆయన డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరిగే వరకు తమ పార్టీ పోరాటాన్ని ఆపబోదని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ పరామర్శ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఇనుగాల ప్రణయ్ రాజ్, జిల్లా నాయకులు మోటపోతుల సమ్మయ్య, వైద్య లక్ష్మణ్ తదితరులు పాల్గొని సంగీత కుటుంబానికి మద్దతు ప్రకటించారు.

## సత్తుపల్లి విజయవాడ ఎక్స్ప్రెస్ బస్సు చార్జీల తగ్గింపు

**సత్తుపల్లి,ఆర్ సి,ఏప్రియల్30 (తెలుగు గళం)న్యూస్:**



సత్తుపల్లి నుండి విజయవాడ ఎక్స్ప్రెస్ బస్సు చార్జీల ను తగ్గించినట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ గురిజాల .లక్ష్మీనారా యణ ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రాలో తిరిగే ఎక్స్ప్రెస్ బస్సులకు ఆంధ్ర సెక్టార్ విసన్నపేట నుండి విజయవాడ 15 శాతం వరకు రాయితీ కల్పిస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. సత్తుపల్లి నుండి విజయవాడ వెళ్లే ఎక్స్ప్రెస్ బస్సులలో విస్సన్నపేట నుండి విజయవాడ కేవలం 80 రూపాయలతో ప్రయాణించవచ్చునని ఆయన అన్నారు. 15% రాయితీ ప్రకటించినట్లు డిపో మేనేజర్ తెలిపారు. గతంలో విసన్నపేట నుండి విజయవాడ 90 రూపాయలు చార్జీ ఉండేది అని ఇప్పుడు 80 రూపాయలుగా నిర్ణయించినట్లు డిపో మేనేజర్ తెలిపారు. కావున సత్తుపల్లి డిపో పరిధిలోని విజయవాడ వెళ్లే ప్రయాణికులు ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ కోరారు.

## ఆందోల్‌లో మంత్రి దామోదర్ రాజనర్సింహ పర్యటన - - డాకూర్‌లో మెగా హెల్త్ క్యాంప్ ప్రారంభం





**తెలుగు గళం న్యూస్ ఆంథోల్ ఏప్రిల్ 30** ఆందోల్ నియోజకవర్గ పర్యటనలో భాగంగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ డాకూర్ గ్రామంలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్‌ను ప్రారంభించారు. ధర్మశాస్త్ర ఫౌండేషన్ -- సహారా హాస్పిటల్, హైదరాబాద్ ఆధ్వర్యంలో ఈ క్యాంప్ నిర్వహించబడింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేస్తోందన్నారు. క్యాన్సర్, డయాలసిస్, గుండె సంబంధిత వ్యాధులు మరియు ఇతర నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ చికిత్సలను కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. డాకూర్ గ్రామ ప్రజల ఆరోగ్య పరిస్థితులను అంచనా వేసేందుకు ప్రత్యేకంగా ఈ మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రజలు వెన్ను, కీళ్ల నొప్పుల కోసం డాక్టర్ సూచనలు లేకుండా పెయిన్ కిల్లర్ మందులు వాడకూడదని హెచ్చరించారు. అలాంటి అలవాట్లు మూత్రపిండాల సమస్యలకు దారితీస్తాయని సూచించారు. ప్రజలు వైద్య చికిత్సల కోసం సమీపంలోని జోగుపేట ప్రభుత్వ ఆసుపత్రి మరియు సంగారెడ్డి జిల్లా ఆసుపత్రిలో ఉచిత సేవలను వినియోగించుకోవాలని మంత్రి సూచించారు. ఆందోల్ నియోజకవర్గాన్ని "హెల్త్ హబ్"గా అభివృద్ధి చేయడం లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు. హైదరాబాద్‌లో క్యాన్సర్ చికిత్స పొందిన సామాజిక కార్యకర్త డా. ముప్పారం ప్రకాశం త్వరగా కోలుకోవడంపై మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. సహారా ఆసుపత్రి వైద్యులు అందించిన సమర్థవంతమైన చికిత్సను ప్రశంసించారు. ఈ సందర్భంగా హెల్త్ క్యాంప్‌లో పాల్గొన్న సహారా హాస్పిటల్ వైద్యులు, సిబ్బందికి మంత్రి ప్రశంస పత్రాలు అందజేశారు. ఆశ వర్కర్ల సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి డీఎంహెచ్‌ఓ వసంత్ కుమార్, ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## కుర్చీ వివాదంతో ప్రజా సమస్యలు పక్కదారి

**- బీఆర్ఎస్ తీరుపై సిపిఎం కౌన్సిలర్ బూడిది జ్యోతి విమర్శ**

**తెలుగు గళం న్యూస్ జనగామ ఏప్రిల్ 30**



జనగామ మున్సిపల్ సాధారణ సర్వసభ్య సమావేశంలో కుర్చీ అంశంపై జరిగిన గొడవలు ప్రజా సమస్యలను పక్కదారి పట్టించాయని మూడో వార్డు సిపిఎం కౌన్సిలర్ బూడిది జ్యోతి గోపి విమర్శించారు. ఈ తరహా వ్యవహారం ప్రజాస్వామ్య పద్ధతికి విఘాతం కలిగిస్తుందని ఆమె మండిపడ్డారు. గురువారం ఉదయం 11:30 గంటలకు ప్రారంభమైన మున్సిపల్ సమావేశంలో, మున్సిపల్ వైస్ చైర్మన్‌కు వేదికపై కుర్చీ ఏర్పాటు చేయాలంటూ బీఆర్ఎస్ కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. దీనిపై మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి స్పందిస్తూ, మున్సిపల్ చట్టాల్లో అలాంటి నిబంధన లేదని, జీవో ప్రకారం మాత్రమే వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. సంబంధిత ఆదేశాల ప్రతిని చదివి వినిపించినప్పటికీ, బీఆర్ఎస్ కౌన్సిలర్లు పట్టుబట్టి ఉదయం 11:30 నుంచి మధ్యాహ్నం 1:30 వరకు చర్చలు, వాగ్వాదాలతో సమావేశాన్ని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా బూడిది జ్యోతి మాట్లాడుతూ, జనగామ పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి మున్సిపల్ కౌన్సిల్ వేదిక కావాల్సిన సమయంలో, కుర్చీ వివాదంతో సమయం వృథా చేయడం సరైంది కాదన్నారు. గత రెండు నెలలుగా కూడా ఇదే అంశంతో బడ్జెట్ సమావేశం అంతరాయం కలిగిందని గుర్తుచేశారు. స్పెషల్ ఆఫీసర్ పాలన అనంతరం కౌన్సిల్ ఏర్పడి మూడు నెలలు పూర్తవుతున్నప్పటికీ, ప్రజా సమస్యలపై సార్థకమైన చర్చలు జరగకపోవడం ఆందోళనకరమన్నారు. ప్రతిపక్షంగా ఉన్న బీఆర్ఎస్ ప్రజా సమస్యలను ప్రస్తావించాల్సిన బాధ్యత వదిలి, కేవలం కుర్చీ అంశానికే ప్రాధాన్యం ఇవ్వడం అరాచకానికి నిదర్శనమని విమర్శించారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ కౌన్సిలర్లు కుర్చీ వివాదాన్ని పక్కనబెట్టి, ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని బూడిది జ్యోతి సూచించారు. లేకపోతే జనగామ పట్టణ ప్రజలు క్షమించరని హెచ్చరించారు.

## పీఆర్సీ ప్రకటించాలి -- టీఎస్‌యూటీఎఫ్ డిమాండ్"





**సత్తుపల్లి,ఆర్ సి,ఏప్రియల్30(తెలుగు గళం)న్యూస్ :**

టీఎస్‌యూటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో నిర్వహించిన డివిజన్ స్థాయి సమావేశంలో ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలపై పలు డిమాండ్లు వ్యక్తమయ్యాయి. సభకు డి. ఉమా మహేశ్వర్ రెడ్డి అధ్యక్షత వహించగా, జిల్లా అధ్యక్షుడు రంజాన్, జిల్లా కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రంజాన్ మాట్లాడుతూ పీఆర్సీని తక్షణమే ప్రకటించాలని, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విరమణ చేసిన ఉద్యోగులకు బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని, హెల్త్ కార్డులను వెంటనే జారీ చేయాలని కోరారు. మే 5న కలెక్టరేట్ వద్ద నిర్వహించనున్న నిరాహార దీక్షలను జయప్రదం చేయాలని, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విరమణ చేసిన ఉద్యోగులు పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నెల్లూరు వీరబాబు, నిర్మల్ కుమార్, కె.వి, హెచ్ సూరయ్య, అశోక చక్రవర్తి, మధు, కోటేశ్వరరావు, సాంబశివరావు, సూర్యనారాయణ, రవీంద్రనాథ్, పుల్లారావు, మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి నారాయణ పాఠశాలకు ఘన ఫలితాలు"







**సత్తుపల్లి,ఆర్ సి,ఏప్రియల్30(తెలుగు గళం) న్యూస్ :**

పదో తరగతి ఫలితాల్లో సత్తుపల్లి నారాయణ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటుతూ గర్వకారణ ఫలితాలు సాధించారు. కంభంపాటి లాస్య శ్రీ 600లో 591 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో 7వ స్థానం, పాఠశాలలో తొలి స్థానం పొందింది. సోఫియా జసింత 587 మార్కులతో రెండో స్థానం, తాప్సిక శ్రీ పోల 586 మార్కులతో మూడో స్థానం సాధించారు. విజయానికి కృషి, పట్టుదలతో పాటు తల్లిదండ్రుల సహకారం, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వమే కారణమని విద్యార్థులు తెలిపారు. విద్యార్థులను, వారి తల్లిదండ్రులను పాఠశాల యాజమాన్యం సత్కరించింది. కార్యక్రమంలో రామ్‌కీ, ఆర్.ఐ క్రాంతి, ప్రిన్సిపల్ రామ్మూర్తి, కోఆర్డినేటర్ ప్రవీణ్, అకాడెమిక్ డీన్ రవీంద్ర, 10వ తరగతి ఇన్‌చార్జ్ క్రాంతి పాల్గొని అభినందించారు.

# వసతి గృహ విద్యార్థులలో మెరిసిన ప్రతిభ”

**- పదో తరగతిలో 500పైగా మార్కులు సాధన”**







**సత్తుపల్లి,ఆర్ సి,ఏప్రిల్ 30(తెలుగుగళం)న్యూస్:** ఇటీవల విడుదలైన పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మండల కేంద్రంలో గల ప్రభుత్వ సాంఘీక సంక్షేమ వసతి గృహానికి చెందిన విద్యార్థులు విశేష ప్రతిభ కనబర్చారు. పలువురు విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించి ప్రత్యేక గుర్తింపు పొందారు. ఈ ఫలితాలు ప్రభుత్వ విద్యా వ్యవస్థ ప్రతిష్టను మరింత పెంచాయి.సాధారణ పరిస్థితుల్లో నుంచే కృషి చేసి ఈ స్థాయికి చేరుకోవడం విద్యార్థుల పట్టుదల, క్రమశిక్షణకు నిదర్శనంగా నిలిచింది. ఉపాధ్యాయుల మార్గదర్శనం, వసతి గృహంలో కల్పించిన చదువు వాతావరణం, తల్లిదండ్రుల ప్రోత్సాహం ఈ విజయానికి దోహదపడ్డాయి.ఈ సందర్భంగా వసతి గృహ సంక్షేమ అధికారి నాగరాజు, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ విజయాన్ని పునాదిగా చేసుకుని ఇంకా గొప్ప ఫలితాలు సాధించాలని సూచించారు.విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించడం ద్వారా సమాజంలో విద్యాపై ఆసక్తి పెరుగుతుందని వసతి గృహ సంక్షేమ అధికారి తిమ్మిడి నాగరాజు తెలిపారు.

# సర్కారు ఆసుపత్రికి వాసవి క్లబ్ ఐసీయూ మంచం విరాళం”



**సత్తుపల్లి,ఆర్ సి,ఏప్రియల్30(తెలుగుగళం)న్యూస్ :** వాసవి క్లబ్ సత్తుపల్లి గ్రేటర్ ఆధ్వర్యంలో కంచర్ల రామారావు జ్ఞాపకార్థం ఆయన కుమారులు కంచర్ల గోపి, కంచర్ల రవి రూ.17,500 విలువైన ఐసీయూ వినియోగానికి అవసరమైన మిషన్ మంచాన్ని సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి అందజేశారు.రీజియన్ ఛైర్మన్ సోమిశెట్టి శ్రీధర్ సమక్షంలో ఈ పరికరాన్ని వైద్యాధికారిణి వసుమతి దేవికి అందించారు. ఈ సందర్భంగా సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో అవసరమని, ఇలాంటి కార్యక్రమాలు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తాయని పలువురు పేర్కొన్నారు.

కార్యక్రమంలో: అధ్యక్షుడు కొనకళ్ళ శంకరరావు, కార్యదర్శి అడపా సత్యనారాయణ, కోశాధికారి గోళ్ళ సూర్య చంద్రరావు, మాజీ గవర్నర్ పోలిశెట్టి శివకుమార్, జిల్లా ఇన్‌చార్జి గుండు శ్రీనివాసరావు, వక్కలగడ్డ రాంబాబు తదితరులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# టీవీ5 రిపోర్టర్ గండి విష్ణుకు మాతృవియోగం





**తెలుగు గళం న్యూస్, మహబూబాబాద్ ఏప్రిల్ 30**

మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామానికి చెందిన టీవీ5 ఎలక్ట్రానిక్ మీడియా సీనియర్ రిపోర్టర్ గండి విష్ణు తల్లి గండి వెంకటమ్మ కన్నుమూశారు. ఆమె మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు విషాదంలో మునిగిపోయారు.గండి వెంకటమ్మ పార్థివదేహానికి మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామడుగు అచ్యుత రావు, డిఎస్ఎఫ్ఐ నాయకులు వివేక్, టీయూడబ్ల్యూజే (ఐజెయు) జిల్లా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్ గౌడ్, డా. రవి నాయక్, నారెడ్డి సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.అలాగే సీనియర్ పాత్రికేయులు ఈనాడు శ్రీనివాస్, దిగజర్ల శ్రీనివాస్, గంధసిరి కృష్ణ గౌడ్, మంద వెంకన్న, గోల్కొండ వెంకన్న, పట్ల వంశీ తదితరులు హాజరై గండి విష్ణు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఈ దుఃఖాన్ని భరించే శక్తి కలగాలని వారు ఆకాంక్షించారు.

# నవభారత్ పూర్వ విద్యార్థికి విశిష్ట గౌరవం”

**- అంబేద్కర్ ఓపెన్ విశ్వవిద్యాలయం పాలక మండలిలో స్థానం”**



**సత్తుపల్లి,ఆర్ సి,ఏప్రిల్ 30(తెలుగుగళం) న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ఏర్పాటు చేసిన డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ విశ్వవిద్యాలయం పాలక మండలిలో నవభారత్ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థి డా. బలుసుపాటి వెంకటేశ్వర రావుకు సభ్యత్వం లభించింది. ఈ విషయాన్ని కళాశాల ప్రధానాచార్యుడు ఎల్.ఎస్.రెడ్డి తెలిపారు.2001-2004 మధ్య కాలంలో నవభారత్ డిగ్రీ కళాశాలలో గణితం, భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం విభాగంతో డిగ్రీ పూర్తి చేసిన వెంకటేశ్వరరావు అనంతరం విజ్ఞాన శాస్త్రంలో పట్టా, సాంకేతిక శాస్త్రంలో ఉన్నత పట్టా, తత్వశాస్త్రంలో డాక్టరేట్ పట్టాలు సాధించారు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయంలో ఉపన్యాసకుడిగా పనిచేస్తున్నారు.తమ కళాశాల పూర్వ విద్యార్థి రాష్ట్ర స్థాయి అత్యున్నత పాలక మండలిలో స్థానం పొందడం గర్వకారణమని కళాశాల అధ్యక్షుడు గాదె నరసింహారెడ్డి తెలిపారు. వెంకటేశ్వరరావును ఆదర్శంగా తీసుకుని ప్రస్తుత విద్యార్థులు కృషితో ఉన్నత స్థానాలను అధిరోహించాలని కళాశాల ప్రతినిధి జి.వి.లింగారెడ్డి ఆకాంక్షించారు.

# జర్నలిస్టుల అక్క్రిడిటేషన్ కార్డులకు జూన్ 16 వరకు గడువు పొడిగింపు: తెలంగాణ హైకోర్టు







**తెలుగు గళం న్యూస్ హైదరాబాద్, ఏప్రిల్ 30**

రాష్ట్రంలోని జర్నలిస్టులకు కీలక ఉపశమనం లభించింది. తెలంగాణ హైకోర్టు జర్నలిస్టుల అక్క్రిడిటేషన్ కార్డుల గడువును 2026 జూన్ 16 వరకు పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది.జీవో. ఎంఎస్. నెం. 252 మరియు దాని సవరణ +.ూ. 103ను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన కోర్టు ఈ నిర్ణయం తీసుకుంది. తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ సహా పలువురు పిటిషనర్లు ఈ వ్యవహారంపై కోర్టును ఆశ్రయించారు. పిటిషనర్ల తరఫున అడ్వకేట్ బర్కత్ అలీ ఖాన్ వాదనలు వినిపించారు.విచారణ సందర్భంగా ప్రభుత్వ తరఫున స్పెషల్ అడ్వకేట్ జనరల్ వాదనలు వినిపిస్తూ, ఇప్పటికే ఒక నెలపాటు గడువు పొడిగించాలని ప్రభుత్వం నిర్ణయించిందని కోర్టుకు తెలియజేశారు. అయితే సమ్మర్ సెలవులను పరిగణనలోకి తీసుకున్న కోర్టు, జర్నలిస్టులకు ఇబ్బందులు కలగకుండా గడువును జూన్ 16 వరకు మరింతగా పొడిగించింది.కోర్టు స్పష్టం చేసింది కి ప్రస్తుత అక్క్రిడిటేషన్ కార్డులు అన్నీ 2026 జూన్ 16 వరకు చెల్లుబాటు అవుతాయని. ఇదే సమయంలో, ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం పూర్తి వివరాలతో కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది.జర్నలిస్టులకు తాత్కాలిక ఊరటఈ నిర్ణయం వల్ల రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అక్క్రిడిటెడ్ జర్నలిస్టులు అధికారిక కార్యక్రమాలకు ఎలాంటి అంతరాయం లేకుండా హాజరుకాగలరు. అక్క్రిడిటేషన్‌కు సంబంధించిన అన్ని ప్రయోజనాలు కొనసాగుతాయి.ఫెడరేషన్ జనరల్ సెక్రటరీ సయ్యద్ ఘౌస్ మొహియుద్దీన్ ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ, ఇది తాత్కాలిక ఉపశమనం మాత్రమేనని తెలిపారు. శాశ్వత పరిష్కారం కోసం తమ న్యాయపోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఇక ఫెడరేషన్ తరఫున దాఖలైన ఇంటర్‌లోక్యూటరీ అప్లికేషన్‌లో, వచ్చిన దరఖాస్తులు, జారీ చేసిన కార్డులు, తిరస్కరణల వివరాలను కోర్టు ముందు ఉంచాలని కోరారు. ఈ అంశాన్ని తదుపరి విచారణలో పరిశీలించనుంది.కోర్టు తదుపరి విచారణను జూన్ 16, 2026కు వాయిదా వేసింది. ఆ రోజు ఈ ప్రభుత్వ ఆదేశాల భవిష్యత్తుపై తుది నిర్ణయం వెలువడే అవకాశం ఉంది.ఈ పరిణామం రాష్ట్రంలోని మీడియా వర్గాలకు కీలకంగా మారింది. ఇది వారి వృత్తిపరమైన కార్యకలాపాలకు స్థిరత్వాన్ని కల్పించడంతో పాటు, అక్క్రిడిటేషన్ విధానాలపై కొనసాగుతున్న చర్చలకు మరింత ఊతమిస్తోంది.

# వడదెబ్బపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమీక్షా సమావేశం:**

**- వైద్యాధికారి డాక్టర్ రవి**



**తెలుగు గళం న్యూస్ మహబూబాబాద్ జిల్లా.**

మరిపెడ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో వైద్య సిబ్బందితో నెలవారీ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఆవరణలోని చెట్ల నీడన ప్రశాంతమైన వాతావరణంలో జరిగిన ఈ సమావేశంలో ప్రజారోగ్యంపై పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ, పీహెచ్‌సీలో నమోదైన గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సిబ్బందిని ఆదేశించారు.చిన్నారులకు టీకాలు వేయడంతో పాటు, గర్భాశయ క్యాన్సర్ నివారణకు ఇచ్చే హెచ్.పి.వి వ్యాక్సిన్‌పై మహిళల్లో అవగాహన పెంచాలని సూచించారు. ఎన్.సి.డి, టీబీ బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలన్నారు.ముఖ్యంగా వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను క్షేత్రస్థాయిలో వివరించాలని ఏఎన్ఎంలకు సూచించారు. ఈ సమీక్షలో డాక్టర్ స్వామి, డాక్టర్ కిరణ్ సాగర్, సీహెచ్ఓ కమల, పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్, సూపర్వైజర్లు ఆచార్యులు, లక్ష్మి కుమారి, పల్లె దవాఖాన సిబ్బంది మరియు ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# వడ్ల కేంద్రాలు ఓపెన్ చేసి కాంటాలు వేయని యంత్రాంగం

**- తుళ్ళ కుమారస్వామి ఆగ్రహం**





**తెలుగు గళం న్యూస్, వర్ధన్నపేట, ఏప్రిల్ 30**

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల కేంద్రంలో వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినప్పటికీ కంటాలు వేయకపోవడంపై బీఆర్ఎస్ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల అధ్యక్షుడు తుళ్ళ కుమారస్వామి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతుల సమస్యలను పరిశీలించారు.నాలుగు రోజుల క్రితం కేంద్రం ప్రారంభించినా ఇప్పటికీ కొనుగోళ్లు ప్రారంభం కాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ధాన్యాన్ని కల్లాల్లో వేసి రోజులు తరబడి కాపలా కాయాల్సిన పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా తుళ్ళ కుమారస్వామి మాట్లాడుతూ, గతంలో కేసీఆర్ పాలనలో రైతును రాజుగా గౌరవించారని, ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి పాలనలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. రైతు భరోసా, రైతు బీమా అమలు ఎక్కడ ఉందని ప్రశ్నించారు.యూరియా కొరత, సాగునీటి సమస్యలు, కరెంటు కోతలు రైతులను మరింత కష్టాల్లోకి నెట్టుతున్నాయని అన్నారు. ఇప్పటికే కోతలు 60 శాతం పూర్తయినా కొనుగోళ్లు ప్రారంభం కాకపోవడం బాధాకరమన్నారు.ఎండల సమయంలో రైతులకు ముందస్తు సమాచారం ఇచ్చి, టోకెన్ విధానం ద్వారా సమయానుసారం ధాన్యం కొనుగోలు చేస్తే ఇబ్బందులు తగ్గుతాయని సూచించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గోధుమల మధుసూదన్, కౌన్సిలర్ సిల్వేరు కుమారస్వామి, గుజ్జ వీరన్న, తిరుపతి సురేష్, తుమ్మల శ్రీధర్, బాణోతు నవీన్, సింగరాబోయిన రాజశేఖర్, తుమ్మల రవీందర్, సోషల్ మీడియా ఇంచార్జి సిల్వేరు శ్రీధర్, ఎలికట్టే యకయ్య, పిట్టల రాజు, మాజీ సర్పంచ్ కర్ర వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సునావతు వసంత్, కంజర్ల మహేష్, మలోతు రవి తదితరులు పాల్గొన్నారు.

# మా తండా మేమే బాగు చేసుకుంటాం

**- తుమ్మ చెట్లు తొలగించిన యువకులకు గ్రామస్తుల ప్రశంసలు**



**తెలుగు గళం న్యూస్ పర్వతగిరి/ఏప్రిల్ 30**
వరంగల్ జిల్లా:పర్వతగిరి మండలం హ్యాట్య తండా గ్రామపంచాయతీ పరిధిలోని ఎర్రకుంట తండాకు వెళ్లే రోడ్డు మార్గానికి ఇరువైపులా తుమ్మ చెట్లు, పిచ్చి చెట్లు పెరిగి వాహనదారులు, పాదచారులకు తీవ్ర ఇబ్బందిగా మారాయి. రాత్రి వేళల్లో చెట్ల కొమ్మలు తగిలి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని పంచాయతీ అధికారులకు పలుమార్లు చెప్పినా స్పందించకపోవడంతో తండాలోని యువకులు స్వయంగా రంగంలోకి దిగారు.తమ సొంత నిధులతో జేసీబీ సహాయంతో రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లను తొలగించి మార్గాన్ని శుభ్రం చేశారు. “అధికారులు పట్టించుకోకపోతే మా తండాను మేమే అభివృద్ధి చేసుకోవాలి” అని యూత్ సభ్యులు తెలిపారు. యువకుల ఈ స్వచ్ఛంద కార్యక్రమాన్ని తెలుసుకున్న గ్రామస్తులు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భూక్య తిరుపతి, బాదావత్ రాజు,అనిల్, వెంకన్న, చందులాల్, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ గండివిష్ణుగౌడ్ ను పరామర్శించిన మాజీ మంత్రి సత్యవతి రాథోడ్





**తెలుగు గళం న్యూస్ మహబూబాబాద్ జిల్లా.**
డోర్నకల్ నియోజకవర్గ,మరిపెడ మండలం,యల్లంపేట గ్రామానికి చెందిన ౧౨5 రిపోర్టర్ గండి విష్ణుగౌడ్ మాతృమూర్తి వెంకటమ్మ బుధవారం నాడు మరణించగా, నేడు ఎల్లంపేట గ్రామానికి చేరుకొని వెంకటమ్మా చిత్రపటానికి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి,సత్యవతి రాథోడ్.ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక సర్పంచ్ గండి రాధమ్మ,బొడ శ్రీను నాయక్,మాజీ పిఎసియస్ వైస్ చైర్మన్ గండి మహేష్ గౌడ్,అంబారిష,కసనబోయిన వెంకన్న,నెలుకుర్తి ప్రతాప్ రెడ్డి,బొమ్మకంటి వెంకట్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీపీ లునవత్ కమల - పంతులు కుటుంబ సభ్యులను పరామర్శించిన-మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్



**తెలుగు గళం , పర్వతగిరి/ఏప్రిల్ 30**
వరంగల్ జిల్లా:పర్వతగిరి మండలంలో మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారం పెద్దతండాకు చెందిన మాజీ ఎంపీపీ లునవత్ కమల-పంతులు మామయ్య లునవత్ ధన్ సింగ్ ఇటీవల పరమపదించిన విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి, వారి చిత్రపటానికి పూలు అర్పించి నివాళులు ఘటించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఈ పరామర్శలో మాజీ ఎమ్మెల్యే తో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ ఏడు దొడ్ల జితేందర్ రెడ్డి, డైరెక్టర్ లు పట్టాపురం ఏకాంతం గౌడ్ ,బోయినపల్లి యుగేందర్ రావు,మాజీ పర్వతగిరి పిఎసిఎస్ చైర్మన్ మనోజ్ కుమార్ గౌడ్ , మాజీ మండల మాజీ రైతు బంధు కన్వీనర్ చిన్నపాక శ్రీనివాస్ , మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు ఎస్.కె షబ్బీర్ అలీ, సోమారం సర్పంచ్ ఏర్పుల శ్రీనివాస్ , మాజీ సర్పంచులు దౌలత్ నాగర్ కొల్లూరి వేంకటేశ్వర్లు , గోరుగుట్ట తండా బానోతు వెంకన్న కల్లెడ పిట్టల రాజు
గ్రామ నాయకులు తదితరులు ఉన్నారు.

# విద్యార్థుల ప్రతిభనే ప్రామాణికం: జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా





**తెలుగు గళం న్యూస్ జనగామ ఏప్రిల్ 30**
జిల్లాలో విద్యార్థుల ప్రతిభే అసలు ప్రమాణమని, ర్యాంకులకంటే గుణాత్మక విద్యపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా పేర్కొన్నారు. పదవ తరగతి ఫలితాల అనంతరం గురువారం కలెక్టరేట్‌లో ఎంఇఓలు, హెడ్‌మాస్టర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎస్ఎస్సి-2026లో జిల్లా 97.66 శాతం ఉత్తీర్ణత సాధించడం అభినందనీయమని తెలిపారు. అయితే కేవలం పాస్ శాతం కాకుండా విద్యార్థులు సబ్జెక్టులపై పట్టు సాధించడమే ముఖ్యమన్నారు. రీడింగ్, రైటింగ్ నైపుణ్యాలపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని, ఇంగ్లీష్ చదవడం, నోట్స్ రాయడం వంటి అంశాల్లో మెరుగుదల తీసుకురావాలని సూచించారు.విద్యార్థుల మినిమం లెర్నింగ్ లెవెల్స్ సాధనపై దృష్టి పెట్టాలని, బేసిక్ ఫండమెంటల్స్ బలపరచడం అత్యవసరమన్నారు. ప్రతి పాఠశాలలో స్లిప్ టెస్టులు నిర్వహించి, ఫలితాలను విశ్లేషించాలని ఆదేశించారు.వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు.వచ్చే విద్యా సంవత్సరానికి 100 శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని, గణితం, సైన్స్, ఇంగ్లీష్ వంటి ముఖ్య విషయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. వారానికోసారి పరీక్షలు నిర్వహించి, తల్లిదండ్రులతో సమావేశాలు ఏర్పాటు చేసి విద్యార్థుల పురోగతిని తెలియజేయాలన్నారు. పాఠశాలల్లో ఇంటర్నెట్ సౌకర్యాలను మెరుగుపరచాలని, మౌలిక వసతుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు పూర్తి సన్నద్ధతతో బోధన నిర్వహించాలని, టెక్నాలజీ వినియోగాన్ని పెంచాలని తెలిపారు.గణితంపై విద్యార్థుల్లో ఉన్న భయాన్ని తొలగించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టాలని, ఉన్నత విద్యలో గణితం ప్రాధాన్యం దృష్ట్యా ఇప్పటి నుంచే పట్టు సాధించేలా చేయాలన్నారు.ఈ సందర్భంగా టాప్ మార్కులు సాధించిన విద్యార్థులను కలెక్టర్ మెమెంటోలు, ప్రశంసాపత్రాలతో సత్కరించారు. సమావేశంలో ఇంచార్జ్ ఎడి శ్రీనివాస్, ఎంఇఓలు, హెడ్‌మాస్టర్లు పాల్గొన్నార

# వ్యవసాయాన్ని పండుగ చేయడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

- **మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య**
- **దివిటిపెల్లిలో యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం**



**తెలుగు గళం న్యూస్ వర్ధన్నపేట/ఏప్రిల్ 30**
వరంగల్ జిల్లా:వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు ఆదేశాల మేరకు వర్ధన్నపేట మండలం దివిటిపెల్లి గ్రామంలో పీఏసీఎస్ వర్ధన్నపేట ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య బుధవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబిడీ రాజ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ... “వ్యవసాయాన్ని పండుగ చేయడం, రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యాన్ని అమ్ముకొని మద్దతు ధరతో పాటు సన్నాలకు క్వింటాల్‌కు ?500 బోనస్ పొందాలి” అని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ?2 లక్షల రైతు రుణమాఫీ, రైతు భరోసా ద్వారా ఏటా ఎకరానికి ?12,000 పెట్టుబడి సాయం, సన్నాలకు ?500 బోనస్, వ్యవసాయ యాంత్రికరణకు 50% సబ్సిడీ అమలు చేస్తోందని తెలిపారు.”ప్రభుత్వానికి సీజన్‌కు ?5000 కోట్లు నష్టం వచ్చినా రైతు నష్టపోకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వమే ధాన్యాన్ని కొనుగోలు చేస్తోంది. వరి కొనుగోలుకు ?23,000 కోట్లు, మక్కల కొనుగోలుకు ?5,000 కోట్లు రుణంగా తీసుకుంది” అని వివరించారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ధాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కర్కా నరసింహ రెడ్డి, యువజన నాయకుడు లింగా రాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు కాంధిక రాజు, వార్డు సభ్యులు శివరాత్రి శాంత, కూనూరి బిక్షపతి, కనజర్ల దయాకర్, అబ్బిని శుభాస్ రెడ్డి, సోమయ్య, జగన్, పూల, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# మేడిగడ్డ,అన్నారం బ్యారేజీల వద్ద పనులు వేగవంతం చేయండి:ఇరిగేషన్ కార్యదర్శి శ్రీధర్ ఆదేశం






**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి మహదేవపూర్**
కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ (లక్ష్మీ), అన్నారం (సరస్వతి) బ్యారేజీలను ఇరిగేషన్ శాఖ కార్యదర్శి శ్రీధర్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.మేడిగడ్డ వద్ద కొనసాగుతున్న బోర్ హోల్స్ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్న ఆయన,ప్రాజెక్టుల వద్ద అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసి పనులను మరింత వేగవంతం చేయాలని సూచించారు.క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే సిబ్బంది వసతి కోసం గతంలో సీఆర్పీఎఫ్ పోలీసులు ఉపయోగించిన షెడ్లను పరిశీలించి, అక్కడ తక్షణమే విద్యుత్, నీటి సౌకర్యం కల్పించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం అన్నారంలోని ఇరిగేషన్ కార్యాలయం వద్ద సిబ్బంది వసతి గదులను తనిఖీ చేసి, అక్కడ కూడా మెరుగైన సౌకర్యాలు ఉండాలని స్పష్టం చేశారు.అన్నారం ప్రాజెక్ట్ అప్ స్ట్రీమ్ ప్రాంతాన్ని పరిశీలించిన కార్యదర్శి శ్రీధర్, అక్కడ కూడా బోర్ హోల్స్ పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. ప్రాజెక్టుకు సంబంధించిన సాంకేతిక పరిశీలన పనులను శుక్రవారం నుంచే మొదలుపెట్టాలని, ఈ పరీక్షలను దశల వారీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు తక్షణమే పూర్తి చేయాలన్నారు.డ్రిల్లింగ్ పనులు చేపట్టేటప్పుడు గట్టి శిలా పొర వచ్చేంతవరకు కొనసాగించాలని ,అప్పుడే పనుల నాణ్యతను,పునాదుల స్థితిని నిర్ధారించడం సాధ్యమవుతుందని అధికారులకు వివరించారు.పనులు జరిగే ప్రాంతాల్లో నిరంతరం విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని,ఇరిగేషన్ అధికారులు ప్రతిరోజూ సమగ్రంగా పర్యవేక్షిస్తూ ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా పనులను పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఈఎన్సీ రమేష్ కుమార్, సీఈ శ్రీనివాస్ గుప్తా, ఈఈలు తిరుపతిరావు, యాదగిరి తదితర అధికారులు పాల్గొన్నారు.

# మే 6 న వరంగల్ రైతు సభకు పార్టీ శ్రేణులు స్వచ్ఛందంగా తరలిరావాలి

- **రైతు వ్యతిరేక పార్టీ కాంగ్రెస్ పార్టీ..**
- **రైతు నోట్లో మన్ను కొట్టాలని చూసే పార్టీ కాంగ్రెస్ పార్టీ రైతులను మోసం చేసిన కాంగ్రెస్ తీరును ఎండగట్టేందుకు భారీ రైతు సభ**
- **డిక్లరేషన్లు ప్రకటించిన చోటే బీఆర్ఎస్ సమర శంఖం**
- **మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్**



**తెలుగు గళం పర్వతగిరి/ఏప్రిల్30**
పర్వతగిరి మండల కేంద్రంలో వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పర్వతగిరి మండల ముఖ్య నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించినారు.మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ మాట్లాడుతూ మే 6 తేదీన వరంగల్ నగరంలో నిర్వహించబోయే రైతు సభకు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు రానున్న సందర్భంగా రైతు సభను విజయవంతం చేయాలని మండల, గ్రామ పార్టీ నాయకులకు కార్యకర్తలకు తెలిపారు. రేవంత్ రెడ్డి డిక్లరేషన్ పేరిట రాష్ట్రంలోని అన్ని వర్గాలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని అన్నారు కాంగ్రెస్ పార్టీ రైతు డిక్లరేషన్ ప్రకటించి మూడేళ్లు గడిచిన వాటి అమలుకు మూసుకోలేదని విమర్శించారు. కాంగ్రెసు డిక్లరేషన్లు ప్రకటించిన వరంగల్ చోటే వాటి అమలు కోసం టిఆర్ఎస్ పార్టీ పోరాడుతుందని అన్నారు. రాహుల్ గాంధీని వరంగల్ కి తీసుకొచ్చి రైతు డెకరేషన్ పేరుతో తెలంగాణ రైతాంగాన్ని కాంగ్రెస్ సర్కారు వంచించిందని తెలిపారు. రైతులకు రుణమాఫీ సరిగా చేయలేదని రైతుబంధు రావడంలేదని రైతులు పండించిన పంటలు కొనుగోలు సరిగా చేపట్టడం లేదని అన్నారు. రైతులకు ఎరువుల కొరత రైతుబంధు ఎగవేత రుణమాఫీలో కోతలు తప్ప రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసింది ఏమీ లేదని ఆరూరి రమేష్ అన్నారు. ఈ సమావేశంలో మాజీ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వరరావు,మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ ఏడ దొడ్ల జితేందర్ రెడ్డి , ఏఎంసి మాజీ డైరెక్టర్లు పట్టపురం ఏకాంతం గౌడ్ , బోయినపల్లి యుగంధర్ రావు, మాజీ పిఎస్ చైర్మన్ మనోజ్ కుమార్ గౌడ్,మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు చిన్నపాక శ్రీనివాస్ , సోమారం సర్పంచ్ ఏర్పుల శ్రీనివాస్ , మాజీ సర్పంచులు గోరు గుట్ట తండా బానోత్ వెంకన్న , దౌలత్ నగర్ కొల్లూరు వెంకటేశ్వర్లు,మాజీ కో. ఆప్షన్ సభ్యులు షబ్బీర్ అలీ, బోట్ల మధు, బూర శ్యామ్,జంగిలి యాకయ్య,సోషల్ మీడియా మండల కన్వీనర్ బోట్ల భాస్కర్,కల్లెడవార్డ్ మెంబర్స్ చిరుత విజయ్, దొమ్మటి రాజు , పిట్టల రాజు, బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా నాయకులు రాపాక రాజా శేఖర్,ఎండీ రఫి,డెక్క అశోక్,తదితరులు పాల్గొన్నారు.

# వేలేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 100% ఉత్తీర్ణత -- టాపర్స్‌కు ఘన సన్మానం

**వేలేరు, (తెలుగు గళం)ఏప్రిల్ 30:** పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో వేలేరు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించి విశిష్ట ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల టాపర్స్ మురావత్ దివ్య (మొదటి స్థానం), మండల తేజస్వి (ద్వితీయ స్థానం), జన్నారపు చంద్రిక (తృతీయ స్థానం)లను కైవసం చేసుకున్న విద్యార్థులను వేలేరు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి వేలేరు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు,వేలేరు గ్రామపంచాయతీ సర్పంచ్ బిల్లా యాదగిరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతున్నదని, విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తున్నదని తెలిపారు. అందుబాటులో ఉన్న అవకాశాలను



సద్వినియోగం చేసుకున్న విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించడం అభినందనీయమన్నారు. టాపర్స్‌ను ప్రత్యేకంగా అభినందిస్తూ వారికి మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. అలాగే ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుల కృషిని ప్రశంసిస్తూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేలేరు గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ శ్రీకర్, గ్రామపంచాయతీ కార్యదర్శి సంపత్ కుమార్, వార్డు సభ్యులు సురేష్, సునీల్, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వార్షికోత్సవం సందర్భంగా కడియం ఆశీర్వాదం తీసుకున్న గుజ్జరి రాజు -స్వరూప దంపతులు



**తెలుగు గళం న్యూస్ హన్మకొండ ఏప్రిల్ 30**
రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని గుజ్జరి రాజు--స్వరూప దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. తమ వివాహ వార్షికోత్సవం సందర్భంగా హన్మకొండలోని ఆయన నివాసానికి వెళ్లిన దంపతులు ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా శ్రీహరి దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తీగల కరుణాకర్ రావు, గార్లపాటి నీరజరెడ్డి, గాదెపాక సుధాకర్ బాబు, బానోత్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ధర్నాతో దిగొచ్చిన అధికారులు"

- వేంసూరు లో ధాన్యం లోడింగ్ ప్రారంభం"
- నెల గడిచినా ధాన్యం కొనుగోలు చేయరా?
- ధాన్యం అమ్మాలంటే అధికార పార్టీ నేతలతో పైరవీలు చేయాలా?







**వేంసూరు,ఏప్రియల్30(తెలుగు గళం)న్యూస్:** ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని వేంసూరు లో ధాన్యం,మొక్కజొన్నలు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు కొనుగోలు చేయడం లేదని,తరుగు క్వింటాకు ఐదు కేజీలు అడుగుతున్నారని ఈ నెల 28 న తహశీల్దార్ కార్యాలయం ఎదుట ప్రధాన రహదారిపై నిరసన తెలిపి కార్యాలయం ఎదుట రైతులు,సీపీఎం అనుబంధ తెలంగాణ రైతుసంఘం ఆధ్వర్యంలో ధర్నా చేసిన విషయం పాఠకులకు విదితమే. దీంతో స్పందించిన అధికారులు,ఐకెపి సిబ్బంది గురువారం కాటాలు వేసి కొనుగోళ్లు ఎగుమతులు (లోడింగ్) ప్రారంభం చేశారు. ఇంకా వేగవంతంగా చేయాలని రైతులు కోరుతున్నారు. రాజకీయాలకతీతంగా కొనుగోలు చేయాలిమరో వైపు చూస్తే నెల రోజులుగా వేంసూరు లో సాగుభూములు గల మర్లపాడు రైతులు వేంసూరు ఐకెపి కొనుగోలు కేంద్రంలో ధాన్యం ఆరబోసి తేమ శాతం లేకున్నా అక్కడి వి.ఓ.ఏ.కాటాలు వేయించి లోడింగ్ చేయించడం లేదని వారికన్నా వెనుక ధాన్యం తెచ్చిన ఇతర పైరవీలు చేయించుకున్న వారికి కాటాలు వేస్తూ తమను మోసం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇదేమిటని అడిగితే హమాలీలు లేరు, గన్నీ సంచులు లేవు మీరు తెచ్చుకోండి అని పొంతన లేకుండా సమాధానం చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నా తమ్ముడు వివాహం ఉంది త్వరగా కాటా వేయండి నెలరోజుల క్రితం పోసాను అంటే రేపు మాపు అంటూ కాలం వెళ్లభుచుతున్నారని ఓ యువ రైతు ఆవేదన తెలుగు గళం వద్ద వ్యక్తం చేశారు. పైరవీలు చేసిన వారికి గన్నీ సంచులు,హమాలీలు ఉంటారు కానీ సన్న చిన్న కారు రైతుల పంట కొనుగోలు చేయడానికి ఉండవా అని ప్రశ్నిస్తున్నారు. అధికార పార్టీ కు చెందిన సీనియర్ నేత చెప్పినా వేయడం లేదని అది అడగటానికి కాల్ చేస్తే కనీసం ఫోన్ లిఫ్ట్ చేయడం లేదని తెలుస్తోంది. దేశానికి అన్నం పెట్టే రైతులు ధాన్యం అమ్మాలంటే అధికార పార్టీ నేతలతో పైరవీలు చేస్తేనే కొనుగోలు చేస్తారా అనే ప్రశ్న బాధిత రైతుల నుండి వ్యక్తం అవుతుంది. ఇప్పటికైనా కొనుగోళ్లు రాజకీయాలకతీతంగా పారదర్శకంగా జరిగేలా ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ చొరవ చేయాలని రైతులు కోరుతున్నారు. ఇట్టి విషయమై తెలుగుగళం ప్రతినిధి కాల్ చేయగా కూడా ఐకెపి కేంద్రం సిబ్బంది ఫోన్ లిఫ్ట్ చేయకపోవడం జరిగింది. దీంతో ఐకెపి ఏ పి ఎం సుబ్బారావు కు ప్రతినిధి కాల్ చేయగా ఆయన స్పందించి రేపు మొత్తం కాటా లు వేయిస్తాం అని,లోపాలు జరగకుండా చూస్తామని తెలిపారు.

# ఐ అండ్ పిఆర్ కమిషనర్‌ను కలిసిన జర్నలిస్టుల జేఏసీ నేతలు



**తెలుగు గళం న్యూస్ హైదరాబాద్, ఏప్రిల్ 30**
తెలంగాణ సమాచార, పౌర సంబంధాల శాఖ (ఐఅండ్‌పిఆర్) కొత్త ప్రత్యేక కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన జి. ముకుంద రెడ్డి (ఐఏఎస్)ను తెలంగాణ జర్నలిస్ట్ సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ (జేఏసీ) ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జేఏసీ కన్వీనర్లు కే. కోటేశ్వరరావు, అనంచిన్ని వెంకటేశ్వరరావు, కో-కన్వీనర్లు నర్సింహాచారి, పురుషోత్తం, బాపట్ల కృష్ణమోహన్, చి. వెంకటేశ్వర్లు, కిషోర్ తదితరులు కమిషనర్‌తో చర్చలు జరిపారు. జర్నలిస్టులకు సంబంధించిన పలు సమస్యలను ప్రస్తావించిన నేతలు, అర్హత కలిగిన వారికి అక్రిడిటేషన్ కార్డులు తప్పకుండా జారీ చేయాలని కోరారు. అలాగే కేబుల్ టీవీ జర్నలిస్టులకు కూడా అక్రిడిటేషన్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన కమిషనర్ ముకుంద రెడ్డి, అక్రిడిటేషన్ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ఉప్పుగల్లులో మూఢనమ్మకాల నిర్మూలనపై జాగృతి పోలీస్ కళాబృందం అవగాహన సదస్సు

**తెలుగు గళం న్యూస్ జఫర్గఢ్ ఏప్రిల్ 30**
వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో ఉప్పుగల్ గ్రామంలో "జాగృతి పోలీస్ కళాబృందం" నిర్వహించిన మూఢనమ్మకాల నిర్మూలనపై అవగాహన సదస్సు ఘనంగా జరిగింది. సమాజంలో కొనసాగుతున్న మూఢనమ్మకాల వల్ల ప్రజలు మోసపోతున్న నేపథ్యంలో వారికి సరైన అవగాహన కల్పించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా కళాబృందం సభ్యులు నాటికలు, పాటలు, ప్రదర్శనల ద్వారా మూఢనమ్మకాల వల్ల కలిగే నష్టాలను ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా వివరించారు. జాతకాలు, మంత్రాలు, తంత్రాలు, దయ్యాలు వంటి అపోహలపై ప్రజలు ఎలా మోసపోతున్నారో స్పష్టంగా చూపించారు. ఈ సందర్భంగా మాట్లాడిన పోలీస్ అధికారులు, అనుమానాస్పద కార్యకలాపాలను గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సమాజంలో శాస్త్రీయ దృక్పథం పెంపొందించుకోవడం అత్యంత అవసరమని, ప్రతి ఒక్కరూ వివేకంతో ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలని తెలిపారు.
యువతకు ప్రత్యేకంగా పిలుపునిస్తూ, సామాజిక మాధ్యమాల్లో వ్యాప్తి చెందుతున్న అసత్య ప్రచారాలను నమ్మకూడదని, నిజానిజాలు తెలుసుకున్న తర్వాత మాత్రమే స్పందించాలని



సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువగా ఉన్న మూఢనమ్మకాలను నిర్మూలించేందుకు అందరూ ముందుకు రావాలని కోరారు. సైబర్ క్రైమ్, గంజాయి, డ్రగ్స్, రోడ్డు ప్రమాదాలపై కూడా ఈ సదస్సులో అవగాహన కల్పించారు. స్థానిక ప్రజలు, విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని ఆసక్తిగా వీక్షించారు. కార్యక్రమం అనంతరం ప్రజలు తమ సందేహాలను పోలీస్ అధికారులతో పంచుకుని సమాధానాలు పొందారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొడారి సాంబరాజు, వార్డు సభ్యులు, మండల నాయకులు, గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచితంగా పోలీసు, ఆర్మీ ఉద్యోగాలకు శిక్షణ - నందు అకాడమీ అద్భుతాలు

సైన్యంలో చేరి దేశానికి సేవ చేయాలన్నది ఆ యువకుడి చిన్ననాటి కల. కానీ విధి అతన్ని కష్టాలనే ఆస్తిగా ఇచ్చింది. చిన్నతనంలోనే తల్లిని కోల్పోయి, ఆర్థిక ఇబ్బందులు నడుమ కేటరింగ్ పనులు చేస్తూ చదువు సాగించిన ఆ యువకుడు నేడు వేలాది మంది నిరుద్యోగులకు ఆశాకిరణంగా మారాడు. పేదరికం కారణంగా ఎవరూ యూనిఫాం ఉద్యోగానికి దూరం కాకూడదనే సంకల్పంతో నందు ఆర్మీ అకాడమీ స్థాపించాడు. ఇక్కడ ఉచితంగా శిక్షణ తీసుకున్న ఎంతో మంది పోలీసు, ఆర్మీ కొలువులు సాధించి శభాష్ అనిపించారు. ఆకలి విలువ తెలిసిన వాడికి అన్నం పెట్టాలనిపిస్తుంది. కష్టం విలువ తెలిసిన వాడికి తోడుండాలనిపిస్తుంది. కేటరింగ్ పనులు చేస్తూ, కన్నీళ్లను దిగమింగుకుంటూ చదివిన ఈ యువకుడు వేలాదిమంది యువతకు మార్గదర్శకంగా మారాడు. తాను కోల్పోయిన కలను, ఇతరుల కళ్లలో చూసుకుంటున్నాడు. ఎంతోమంది నిరుద్యోగులు రాష్ట్ర, కేంద్ర పోలీస్ శాఖల్లో కొలువులు సాధించేలా ఉచితంగా ట్రైనింగ్ ఇస్తున్నాడు.
సాయం చేయాలనే ఆలోచన : నిరుద్యోగులకు ఫిజికల్ ఫిట్‌నెస్‌పై కోచింగ్ ఇస్తున్న ఈ యువకుడి పేరు నందు కూమార్. నల్గొండ జిల్లా బొల్లారం స్వస్థలం. ఎన్నో ఒడిదుడుకుల దాటుకొని విద్యాభ్యాసం పూర్తి చేశాడు. హైదరాబాద్‌లో డిగ్రీ చదువుతున్న సమయంలో ఆర్థికభారం పడకుండా కేటరింగ్ పనులకు వెళ్లేవాడు. ఫిజికల్ ఎడ్యుకేషన్ కోర్సు పూర్తి చేసి ఎన్?సీసీలో రాణించినప్పటికీ సరైన కోచింగ్, దేహదారుఢ్య శిక్షణకు అయ్యే ఖర్చును భరించలేక కలగన్న ఆర్మీ లక్ష్యాన్ని వదులుకున్నాడు. ఆ బాధే మరో పదిమందికి సాయం చేయాలనే ఆలోచనకు పునాది వేసింది.పోటీ పరీక్షలకు కూడా కోచింగ్ : క్రమశిక్షణతో కూడిన ట్రైనింగ్? ఇవ్వడంతో ఎంతో మంది నిరుద్యోగులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. కేవలం పరుగే కాకుండా, పోటీ పరీక్షలకు కూడా కోచింగ్ ఇస్తున్నాడు. అలాగే వర్కవుట్స్, టోస్ మీద రన్నింగ్, బ్రీతింగ్ కంట్రోలింగ్ మొదలైన మెళకువలు నేర్పిస్తున్నాడు. యువతకు వసతి కల్పించడమే కాకుండా రన్నింగ్ చేయడానికి అవసరమైన షూస్ కూడా సమకూరుస్తున్నాడు."ఈ అకాడమీలో మాకు మంచిగా శిక్షణ ఇస్తున్నారు. డబ్బు గురించి ఏ రోజు అడగలేదు. ప్రతి రోజు ఉదయం వ్యాయామం, యోగా, ధ్యానం చేయిస్తున్నారు. పరీక్షలకు కూడా శిక్షణ ఇస్తున్నారు. నేను మొదటి సారి వచ్చినప్పుడు రన్నింగ్ సరిగ్గా చేసేవాడిని కాదు. అకాడమీలో శిక్షణ తీసుకున్నాక 5 కి.మీ రన్నింగ్ చేయగలుగుతున్నాను. ఈ అకాడమీలో శిక్షణ తీసుకున్నవారు వివిధ శాఖల్లో ఉద్యోగాలు సాధించారు. నేను ఎస్సై జాబ్ సాధించాలనే ఉద్దేశ్యంతో ఇక్కడకు వచ్చాను. ఈ ట్రైనింగ్?తో నాకు ఎస్సై ఉద్యోగం వస్తుందని నమ్మకం కలిగింది. ప్రశాంత వాతావరణంలో శిక్షణ ఇస్తున్నారు" - అకాడమీలో శిక్షణ పొందుతున్న అభ్యర్థులుఅనతి కాలంలోనే అద్భుత విజయాలు : 2018లో సరూర్?నగర్ వేదికగా నందు ఆర్మీ అకాడమీని ప్రారంభించాడు. ఓ ప్రైవేట్ పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా పని చేస్తూ ఉదయం, సాయంత్రం వేళల్లో నిరుపేద విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇస్తున్నాడు. అకాడమీ స్థాపించిన అనతి కాలంలోనే అద్భుత విజయాలు సొంతం చేసుకున్నారు. తెలంగాణలో 170 మందికిపైగా ఎస్సైలు, 900 మందికిపైగా కానిస్టేబుల్ కొలువులు సాధించారు. కేంద్ర బలగాల్లో 240 మంది ఎంపికయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో 20మంది ఎస్?ఐలు, 200 మంది కానిస్టేబుళ్లు, గ్రూప్-డీ, ఆర్మీ, దిల్లీ పోలీసు విభాగాల్లోనూ 111 మంది అభ్యర్థులు జాబ్స్ సాధించి ఔరా అనిపించారు.నంది అకాడమీ ద్వారా తెలుగు రాష్ట్రాల నుంచి వేలాది మంది యువతీ, యువకులు పోలీస్, ఆర్మీ ఉద్యోగాల కలను నిజం చేసుకుంటున్నారని చెబుతున్నారు అభ్యర్థులు. మొదట్లో రన్నింగ్ కూడా చేయలేని పరిస్థితి నుంచి నేడు పోలీస్ శాఖలో ఉద్యోగం సాధిస్తామనే నమ్మకం ఉందని ధీమా వ్యక్తం చేస్తున్నారు.యువతకు సేవ చేస్తా :ోలీస్ శాఖలో సమర్థవంతమైన అధికారులను అందించడమే తన లక్ష్యమంటున్నాడీ యువకుడు.
"నాకు ఫిజికల్ డిపార్ట్?మెంట్ అంటే ఇష్టం. సరైన శిక్షణ లేక ఏ అభ్యర్థి వెనుకబడకూడదనే అకాడమీని స్థాపించాను. నేను ఎంతో మందికి ట్రైనింగ్ ఇచ్చాను. 45 నుంచి 50 ఎస్సై, కానిస్టేబుల్?గా ఉద్యోగాలు సాధించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని యువతకు శిక్షణ ఇస్తున్నాను. వాళ్లు ఆర్మీ, పోలీస్ శాఖల్లో ఉద్యోగాలు సాధించారు. తెలంగాణ ప్రభుత్వం మైదానం సౌకర్యం కల్పిస్తే మరింత మంది యువతకు సేవ చేస్తాను"

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే..!

**రాయపోల్, ఏప్రిల్ 30 :** దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారు. రాయపోల్ మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్త నామసని రాజనర్సింలు కుమారుడి వివాహానికి వెళ్లిన ఆయన.. కొత్త జంటను నిండుమనసుతో దీవించారు.
మండల కేంద్రంలోని జీఎల్ఆర్ గార్డెన్‌లో బుధవారం నామసని రాజనర్సింలు కుమారుడి వివాహం జరిగింది. ఈ వివాహ వేడుకకు వెళ్లిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట మండల బీఆర్ఎస్ ఉపాధ్యక్షులు కర్నాల సత్యనారాయణ. మాజీ జడ్పీటీసీ సభ్యులు లింగాయపల్లి యాదగిరి ఉన్నారు. ఆద్యంతం వైభవంగా, సంబురంగా జరిగిన పెళ్లి వేడుకలో కొత్తపల్లి గ్రామ బీఆర్ఎస్ నాయకులు రాజారాం, మధు, బాల్ నర్సయ్య, బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు రాజిరెడ్డి. చేగుంట మండల బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రంగయ్యగారి రాజిరెడ్డి, పలు గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



# రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్‌కు బిగ్ షాక్!

ఐపీఎల్ 2026లో అదరగొడుతున్న రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ రియాన్ పరాగ్.. పంజాబ్ కింగ్స్ జట్టుతో జరిగిన మ్యాచ్ మధ్యలో ఓ చిక్కులో పడ్డారు. డ్రెస్సింగ్ రూమ్‌లో ఈ–సిగరెట్ తాగుతూ కెమెరాకు దొరికిపోవడంతో బీసీసీఐ రియాన్ పరాగ్‌కు భారీ జరిమానా విధించింది. ఐపీఎల్ నియమావళిని ఉల్లంఘించినందుకు రియాన్ పరాగ్ మ్యాచ్ ఫీజులో 25 శాతం కోత విధించడమే కాకుండా ఓ డీమెరిట్ పాయింట్‌ను కూడా కేటాయించింది.



సాధారణంగా ఇలాంటి జరిమానాలు ఆటగాడి జేబుకు చిల్లు పెడతాయని అందరూ భావిస్తారు. అయితే ఐపీఎల్ నిబంధనల ప్రకారం ఈ 25 శాతం జరిమానాను రియాన్ పరాగ్ స్వయంగా చెల్లించాల్సిన అవసరం లేదని సమాచారం. ఐపీఎల్‌లోని దాదాపు అన్ని ఫ్రాంచైజీలు తమ ఆటగాళ్లపై పడే ఆర్థిక భారాన్ని తామే భరిస్తాయి. రియాన్ పరాగ్ ఓ మ్యాచ్ ఫీజు సుమారు రూ.1 కోటి వరకు ఉంటుంది కాబట్టి, 25 శాతం అంటే దాదాపు రూ. 25 లక్షల జరిమానాను రాజస్థాన్ రాయల్స్ యాజమాన్యమే చెల్లించనుంది. ఆటగాళ్లపై అదనపు ఒత్తిడి పడకుండా ఉండేందుకు ఫ్రాంచైజీలు ఈ విధానాన్ని అనుసరిస్తాయి.

అయినప్పటికీ ఈ వ్యవహారం రాజస్థాన్ రాయల్స్ జట్టుకు కొత్త తలనొప్పులు తెచ్చిపెట్టింది. వేపింగ్ లేదా ఈ–సిగరెట్ల వాడకం భారత చట్టం (ఎలక్ట్రానిక్ సిగరెట్ల నిషేధ చట్టం 2019) ప్రకారం నేరం. ఈ నేపథ్యంలో బీసీసీఐ కేవలం ఆటగాడిపైనే కాకుండా, మొత్తం జట్టుపై, అధికారులపై కఠిన చర్యలు తీసుకునే దిశగా ఆలోచిస్తోంది. ఐపీఎల్ ఆర్టికల్ 2.21 ప్రకారం క్రీడా ప్రతిష్టకు భంగం కలిగించే పనులను బీసీసీఐ తీవ్రంగా పరిగణిస్తుంది. రాజస్థాన్ రాయల్స్ ఇప్పటికే తన మేనేజర్ రోమీ భిందర్ ఫోన్ వాడకం వల్ల జరిమానా ఎదుర్కోగా.. ఇప్పుడు కెప్టెన్ చేసిన పని జట్టు పరువును ప్రశ్నార్థకం చేస్తోంది.

ప్రస్తుతం పాయింట్ల పట్టికలో రాజస్థాన్ రాయల్స్ నాలుగో స్థానంలో ఉండి ప్లేఆఫ్స్ రేసులో బలంగా దూసుకుపోతోంది. మైదానంలో రియాన్ పరాగ్ నాయకత్వంలో జట్టు అద్భుతంగా ఆడుతున్నప్పటికీ.. మైదానం వెలుపల జరుగుతున్న ఇటువంటి సంఘటనలు ఆ జట్టుకు ఇబ్బందికరంగా మారాయి. బీసీసీఐ ఈ విషయంలో మరింత కఠినంగా వ్యవహరిస్తే రాజస్థాన్ రాయల్స్‌కు మరిన్ని ఆంక్షలు ఎదురయ్యే ప్రమాదం ఉంది.

# భారత టెన్నిస్‌లో జెన్సీ సంచలనం.. సానియా మిర్జా 'ఆల్‌టైమ్ రికార్డు' బ్రేక్..



భారత టెన్నిస్‌లో కొత్త తార దూసుకొచ్చింది. మహిళల సింగిల్స్‌లో టెన్నిస్‌లో జెన్సీ కనబర్ చరిత్రాత్మక విజయం సాధించింది. ఢిల్లీలో జరుగుతున్న అంతర్జాతీయ మహిళల టెన్నిస్‌లో దుమ్మురేపిన జెన్సీ క్వార్టర్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. తద్వారా ప్రొఫెషన్ టెన్నిస్‌లో క్వార్టర్ ఫైనల్ చేరిన అతి చిన్న వయస్కురాలిలైన భారతీయురాలిగా రికార్డు పుస్తకాల్లో చోటు సంపాదించింది. 14 ఏళ్ల 5 నెలల వయసులోనే ఈ ఘనత సొంతం చేసుకున్న జెన్సీ లెజెండ్ సానియా మిర్జా రికార్డును అధిగమించింది. సరిగ్గా 25 ఏళ్ల క్రితం సానియా మిర్జా ఐటీఎఫ్‌డబ్ల్యూలో క్వార్టర్ ఫైనల్ చేరి రికార్డు నెలకొల్పింది. అప్పటి నుంచి ఈ ఘనత సాధించిన అతి పిన్న వయస్కురాలిగా రికార్డు అమె పేరిటే ఉంది. ఇన్నేళ్లుగా చెక్కుచెదరని సానియా రికార్డును జెన్సీ బద్ధలు కొట్టింది. రెండో అంతర్జాతీయ టోర్నమెంట్‌లోనే సత్తా చాటిన తను... 16వ రౌండ్‌లో సందీప్తి సింగ్ రావును 6–3, 7–5తో ఓడించి క్వార్టర్స్‌లో అడుగుపెట్టింది. ఈ ఏడాది ఆరంభంలోనే ఆస్ట్రేలియన్ ఓపెన్ అండర్ –14 టైటిల్ గెలు పొందిన తొలి భారతీయురాలిగా చరిత్ర సృష్టించిన జెన్సీ ఇప్పుడు సానియాను అధిగమించడం విశేషం. టీనేజ్‌లోనే సంచలన విజయాలతో అబ్బురపరుస్తున్న ఈ అమ్మాయి టెన్నిస్‌లో భారత మరో ఆశాకిరణంగా ఎదుగుతోంది.

# గుజరాత్‌కి చావో రేవో మ్యాచ్.. ఆర్సీబీని ఓడిస్తేనే ప్లే ఆఫ్స్ ఛాన్స్



ఐపీఎల్ 2026లో ఈ రోజు గుజరాత్ టైటాన్స్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు తలపడుతున్నాయి. అహ్మదాబాద్ వేదికగా జరిగే ఈ మ్యాచ్ రాత్రి 7:30 గంటలకు ప్రారంభం కానుంది. ఈ సీజన్‌లో ఇరు జట్లు ఒకసారి తలపడగా ఆర్సీబీ ఐదు వికెట్ల తేడాతో విజయం సాధించింది. పాయింట్ల పట్టికలో ఆర్సీబీ రెండో స్థానంలో ఉండగా, గుజరాత్ టైటాన్స్ ఐదో స్థానంలో కొనసాగుతోంది. దాంతో ప్లే ఆఫ్స్ రేసులో నిలవాలంటే గుజరాత్‌కు ఈ మ్యాచ్‌కి కీలకంగా మారింది.

ఐపీఎల్ 2026లో భాగంగా ఈరోజు గుజరాత్ టైటాన్స్ – రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య 42వ మ్యాచ్ జరగనుంది. అహ్మదాబాద్ వేదికగా జరిగే ఈ మ్యాచ్ గుజరాత్ టైటాన్స్‌కు చాలా కీలకంగా మారనుంది. రాత్రి 7:30 గంటలకు ప్రారంభమయ్యే ఈ మ్యాచ్ లైవ్‌ను స్టార్ స్పోర్ట్స్, జియో హాట్ స్టార్ వేదికగా వీక్షించొచ్చు. ఈ సీజన్‌లో ఇప్పటికే గుజరాత్ టైటాన్స్ – రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య ఒక మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో గుజరాత్ తొలుత బ్యాటింగ్ చేసి 205/3 పరుగులు చేయగా.. ఆర్సీబీ 18.5 ఓవర్లలోనే ఛేదించి 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో సాయి సుదర్శన్ సెంచరీ చేయగా, విరాట్ కోహ్లి 81 పరుగులు చేశాడు. ఐపీఎల్ చరిత్రలో ఈ రెండు జట్లు ఏడు సార్లు తలపడగా.. ఆర్సీబీ నాలుగు, గుజరాత్ మూడు మ్యాచ్‌లలో విజయం సాధించింది. ఈ సీజన్‌లో ఆర్సీబీ 8 మ్యాచ్‌లలో ఆరు గెలిచి 12 పాయింట్లతో రెండో స్థానంలో కొనసాగుతోంది. మిగతా ఆరు మ్యాచ్‌లలో ఆర్సీబీ రెండు గెలిస్తే తన ప్లే ఆఫ్స్ స్థానాన్ని కన్ఫార్మ్ చేసుకునే అవకాశం ఉంది. ఇక గుజరాత్ టైటాన్స్ 8 మ్యాచ్‌లలో నాలుగు గెలిచి 8 పాయింట్లతో ఉంది. ప్లే ఆఫ్స్‌లో అడుగుపెట్టాలంటే గుజరాత్ మిగతా 8 మ్యాచ్‌లలో కనీసం 4 గెలవాలి. దాంతో గుజరాత్‌కు ప్రతీ మ్యాచ్ కీలకంగా మారింది. గుజరాత్ టైటాన్స్ జట్టు అంచనా–సాయి సుదర్శన్, శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), జోస్ బట్లర్, షారూఖ్ ఖాన్, వాషింగ్టన్ సుందర్, జేసన్ హోల్డర్, రాహుల్ తెవాటియా, రషీద్ ఖాన్, కగిసో రబడా, మొహమ్మద్ సిరాజ్, మానవ్ సుతార్, ప్రసిద్ధ్ కృష్ణ.

# రాజస్థాన్ రాయల్స్‌కు వైభవ్ గుడ్ బై..ఆ టీంలోకి ఎంట్రీ..



సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ పై బిగ్ అప్డేట్. ఐపీఎల్ 2026లో వైభవ్ సూర్యవంశీ జోరు మామూలుగా లేదు. తిరుగు లేదని భావించిన బౌలర్లకు చుక్కలు చూపించారు. అతి పిన్న వయసులో ఎలాంటి బెదరు లేకుండా బౌండరీకి తరలించటమే లక్ష్యంగా బ్యాటింగ్ చేస్తున్న తీరు క్రికెట్ ఫ్యాన్స్ అందరినీ ఆకర్షించింది. ఇప్పుడు ఈ రాజస్థాన్ డైమండ్ పైన ఇతర జట్ల కన్ను పడింది. ఐపీఎల్ హాట్ టాపిక్ గా నిలిచిన వైభవ్ ఇక రాజస్థాన్ రాయల్స్ లో ఉండటం కష్టంగానే కనిపిస్తోంది. ఇదే ఇప్పుడు ఐపీఎల్ లో సంచలనంగా మారుతోంది. ఐపీఎల్ 2025 సన్సేషన్ వైభవ్ సూర్యవంశీ. ఇప్పుడు వైభవ్ రాజస్థాన్ రాయల్స్ నుంచి ఐపీఎల్ లో ఆడుతున్నా.. వచ్చే ఏడాది మార్పు ఖాయంగా కనిపిస్తోంది. అదే సమయంలో వైభవ్ కోసం ఎంత ధర అయినా చెల్లించేందుకు ఫ్రాంచైజీలు సిద్ధం అవుతున్నారు. ఇదే అంశం పైన ఇంగ్లాండ్ మాజీ పేసర్ ఇదే అంశం పైన కీలక వ్యాఖ్యలు చేసారు. రాజస్థాన్ రాయల్స్ తన పోస్టర్ బాయ్‌ని కాపాడుకోవడం అంత సులువు కాదని వార్నింగ్ ఇచ్చాడు. ముంబై ఇండియన్స్ వంటి భారీ జట్లు వైభవ్ సూర్యవంశీ కోసం గాలం వేసే అవకాశం ఉందని వ్యాఖ్యానించారు. 14 ఏళ్ల వయసు ఉన్న కుర్రాడిని వేలంలో రూ 1.1 కోట్లకు కొనుగోలు చేసిన రాజస్థాన్ రాయల్స్ ను బ్రాడ్ అభినందించాడు. ఐపీఎల్ లో వైభవ్ ఆట తీరు అద్భుతమని చెబుతూనే.. ఐపీఎల్ లో ఏ ఆటగాడి తో నిరంతరం కొనసాగే విధంగా ఒప్పందం చేసుకోలేదని చెప్పుకొచ్చారు.

సూర్యవంశీ ఆట పై దిగ్గజ క్రికెటర్ల ప్రశంసలువచ్చే ఐపీఎల్ కు వైభవ్ ఒకవేళ వేలంలోకి వస్తే రూ.30 కోట్లు దాటినా ఆశ్చర్యం లేదని... ముంబై ఇండియన్స్ వంటి పెద్ద జట్లు అతడిని సొంతం చేసుకునేందుకు రెడీగా ఉంటాయని బ్రాడ్ విశ్లేషించారు. వైభవ్ అంటే ఇప్పుడు కేవలం ఒక యంగ్ ప్లేయర్ మాత్రమే కాదు. ఒక బాక్సాఫీస్ అట్రాక్షన్ గా అభివర్ణించారు. జస్ప్రీత్ బుమ్రా, ప్యాట్ కమిన్స్, జోష్ హాజిల్‌వుడ్ వంటి ప్రపంచ మేటి బౌలర్లను ఎదుర్కొంటూ.. వారి బౌలింగ్‌లో మొదటి బంతికే సిక్సర్ బాదడం ఈ 15 ఏళ్ల కుర్రాడికే చెల్లిందని ప్రశంసించారు. రాజస్థాన్ రాయల్స్ స్టార్ బ్యాటర్ జోస్ బట్లర్ కూడా వైభవ్ ఆట పైన ప్రశంసలు కురిపించాడు. క్రిస్ గేల్, సెహ్వాగ్ వంటి దిగ్గజాలు 30 ఏళ్ల వయసులో ఎంత భయం లేకుండా ఆడారో, వైభవ్ 15 ఏళ్లకే అంత ధైర్యంగా ఆడుతున్నాడని చెప్పారు. ఒకవేళ వచ్చే వేలంలో వైభవ్ గనుక వేలంలోకి వస్తే, ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత ఖరీదైన ఆటగాడిగా నిలుస్తాడని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## డ్రెస్సింగ్ రూమ్‌లో ధూమపానం.. రియాన్ పరాగ్‌కు 25 శాతం ఫైన్.. ఆర్ఆర్ జట్టుపై త్వరలో చర్యలు



రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ రియాన్ పరాగ్ ఫైన్ పడింది. మ్యాచ్ ఫీజులో అతనికి 25 శాతం కోత విధించారు. పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్ సమయంలో.. రియాన్ పరాగ్ డ్రెస్సింగ్ రూమ్‌లో ఈ–సిగరెట్ తాగాడు. ఆ ఘటనకు చెందిన వీడియో వైరల్ అయిన విషయం తెలిసిందే. ఎలక్ట్రానిక్ డివైస్‌తో పొగు పీల్చుతున్నట్లు కనిపించిన ఘటన పట్ల సోషల్ మీడియలో తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. దీంతో ఆ ఘటనపై ఐపీఎల్ స్పందించింది. మ్యాచ్ ఫీజులో 25 శాతం ఫైన్ విధిస్తున్నట్లు ఐపీఎల్ తన ప్రకటనలో చెప్పింది. పరాగ్ స్మోకింగ్ చేసిన విషయంపై ఆన్ ఫీల్డ్ అంపైర్లు తన్మే శ్రీవాత్సవ్, నితిన్ మీనన్ మ్యాచ్ రిఫరీ అమిత్ శర్మకు ఫిర్యాదు చేయలేదు. విజువల్స్ చూసిన తర్వాత వాళ్లు ఫిర్యాదు చేశారు. ఆ తర్వాత పరాగ్ క్రమశిక్షణా ఉల్లంఘనకు పాల్పడినట్లు శర్మ తెలిపారు. లెవల్1 అఫెన్స్ ప్రకారం మ్యాచ్ ఫీజులు 25 శాతం ఫైన్ విధించారు. ఓ డీమెరిట్ పాయింట్ కూడా పరాగ్ ఖాతాలో పడింది. తప్పుచేసినట్లు రియాన్ అంగీకరించాడు. మ్యాచ్ రిఫరీ విధించిన ఫైన్‌ను ఆమోదించినట్లు ఐపీఎల్ ఓ ప్రకటనలో చెప్పింది. రాజస్థాన్ రాయల్స్ జట్టు, యాజమాన్యంపై తీవ్ర చర్యలు తీసుకోవాలన్న ఆలోచనలో బీసీసీఐ ఉన్నట్లు తెలుస్తోంది. ఐపీఎల్ ప్రతిష్టకు ఆర్ఆర్ జట్టు భంగం కలిగిస్తుందన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్న నేపథ్యంలో ఆ జట్టుపై కఠిన చర్యలు తీసు కోవాలని బీసీసీఐ ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. రాజస్థాన్ రాయల్స్ జట్టుపై చర్యలు సాకియా తెలిపారు.

# ఆర్సీబీ మ్యాజిక్ రిపీట్ అవుతుందా ముంబై ప్లే ఆఫ్స్ అవకాశాలపై అశ్విన్ షాకింగ్ కామెంట్స్

ఐదుసార్లు ఛాంపియన్ ముంబై ఇండియన్స్.. ఐపీఎల్ 2026లో పేలవ ప్రదర్శన చేస్తోంది. ఆడిన 8 మ్యాచులలో రెండింట్లో మాత్రమే గెలిచి పాయింట్స్ టేబుల్‌లో 9వ ప్లేసులో కొనసాగుతోంది. అయితే మిగిలిన ఆరు మ్యాచులలో గెలిస్తే.. ముంబై ప్లే ఆఫ్స్ చేరే అవకాశం ఉంది. కానీ ముంబై ప్లే ఆఫ్స్ చేరుతుందనే ఆశలు తనకు లేవని అశ్విన్ వ్యాఖ్యానించాడు. ముంబై బౌలింగ్ దళం తీవ్రంగా తడబడుతోందని.. బ్యాటింగ్ పరిస్థితి కూడా అలాగే ఉందని వ్యాఖ్యానించాడు.

ఐపీఎల్ చరిత్రలో ఓ జట్టు చేసిన అత్యుత్తమ కమ్‌బ్యాక్ గురించి మాట్లాడంటే.. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు పేరే గుర్తుకు వస్తుంది. ఎందుకంటే ఐపీఎల్ 2024లో ఆర్సీబీ అలాంటి ప్రదర్శన చేసింది. ఈ సీజన్‌లో ఆడిన తొలి 8 మ్యాచ్‌లలో కేవలం ఒకే మ్యాచ్‌లో గెలిచి, ఏడింట్లో ఓడిపోయిన ఆ జట్టు.. ఆ తర్వాత వరుసగా ఆరు మ్యాచ్‌లలో విజయం సాధించి ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించింది. ఇలాంటి కమ్‌బ్యాక్ మరే జట్టు కూడా ఇవ్వలేదు.

అయితే ఐపీఎల్ 2026లో ప్రస్తుతం ముంబై ఇండియన్స్ జట్టు ఇలాంటి పరిస్థితుల్లోనే ఉంది. ఆడిన ఎనిమిది మ్యాచ్‌లలో కేవలం 2 విజయాలు, 4 పాయింట్లు, –0.784 నెట్ రన్ రేట్‌తో ఆ జట్టు 9వ ప్లేసులో ఉంది. ఇప్పుడు ఆ జట్టు ప్లే ఆఫ్స్ చేరాలంటే.. ఐపీఎల్ 2024లో ఆర్సీబీ ప్రదర్శనను రిపీట్ చేయాల్సి ఉంటుంది. అయితే ఇదే విషయంపై తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడిన టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ .. కీలక వ్యాఖ్యలు చేశాడు. ముంబై ప్లే ఆఫ్స్ చేరుతుందని తాను అనుకోవడం లేదని, తనకు అలాంటి ఆశలు లేవని వ్యాఖ్యానించాడు. ఈ సీజన్‌లో ముంబై ఇండియన్స్ ఆటతీరు పట్ల రవిచంద్రన్ అశ్విన్ నిరాశ వ్యక్తం చేశాడు. ఇలాంటి పరిస్థితి నుంచి ఆ జట్టు పుంజుకుంటుందనే నమ్మకం తనకు లేదన్నాడు.



"ఈ సీజన్‌లో ముంబై ఇండియన్స్ ఆటతీరు చూసి.. నేను కొంచెం షాక్‌కు గురయ్యా. ఇది నమ్మశక్యంగా లేదు. వారిని చూస్తే జాలేస్తోంది. ఈ టోర్నమెంట్‌కు ముందు ముంబై ఇండియన్స్.. టైటిల్ ఫేవరెట్ జట్లలో ఒకటని నాకు అనిపించింది. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ఆ జట్టు ప్లే ఆఫ్స్ చేరాలంటే మిగిలి ఆరు మ్యాచ్‌లోలనూ గెలవాల్సి ఉంది. కానీ నాకు వారిపై నమ్మకం, ఆశ లేవు" అని రవి అశ్విన్ అన్నాడు. ఇందుకు గల కారణాన్ని సైతం వివరించాడు.

"ముంబై ప్లే ఆఫ్స్ చేరదని ఎందుకు అంటున్నానంటే.. వారి ట్రెండ్ గమనించండి. ఆ జట్టు కేకేఆర్‌పై 220 పరుగులు ఇచ్చారు. ఈ టోర్నమెంట్‌లో కేకేఆర్‌పై మరే ఇతర జట్టు కూడా 220 పరుగులు ఇవ్వలేదు. కేకేఆర్ మరే ఇతర జట్టుపైనా అంత పెద్ద స్కోరు చేయలేదు. ఇక ముంబై ఇండియన్స్ మొదట బౌలింగ్ చేస్తే, వారు 230–240 పరుగులు ఇస్తున్నారు. ఆ తర్వాత ఆ స్కోరును ఛేజ్ చేయలేకపోతున్నారు. "వారి బ్యాటింగ్ లైనప్ తడబడుతోంది. వారి బౌలింగ్ దళం కూడా తడబడుతోంది. దీనికి పరిష్కారం మాత్రం కనిపించడం లేదు. వారు ఇప్పటికీ సమాధానాలు కనుగొనలేకపోయారు" అని అశ్విన్ తన యూట్యూబ్ ఛానెల్‌లో వ్యాఖ్యానించాడు.

## ఇప్పటికీ ముంబై ఇండియన్స్‌కి ప్లే ఆఫ్ ఛాన్స్.. కాకపోతే ఇలా గెలవాలి, సాధ్యమే అంటారా




ఐపీఎల్ 2026లో ముంబై ఇండియన్స్ ఘోర వైఫల్యాలు ఫ్యాన్స్‌ను కలవరపెడుతున్నాయి. ఒకవైపు ముంబై ప్లే ఆఫ్స్ అవకాశాలు దాదాపు ముగిసిపోయినట్టే కనిపిస్తున్నా.. మరోవైపు ఎక్కడో కొంత ఆశ మాత్రం మిగిలుంది. ఇప్పటి వరకు 8 మ్యాచ్‌లు ఆడిన ముంబై కేవలం రెండు మాత్రమే గెలిచింది. ప్లే ఆఫ్స్ బరిలో నిలవాలంటే మిగతా ఆరు మ్యాచ్‌లలోనూ భారీ రన్‌రేట్‌తో గెలవాల్సి ఉంటుంది. అయితే అందులో నాలుగు మ్యాచ్‌లు సీఎస్కే, ఆర్సీబీ, పంజాబ్, రాజస్థాన్‌తో ఆడాల్సి ఉంది.

ఐదు సార్ల ఐపీఎల్ ఛాంపియన్ ముంబై ఇండియన్స్ ఈ సీజన్‌లో గెలుపు కోసం పరితపిస్తోంది. ఈ ఐపీఎల్ 2026ను విజయంతో ఆరంభించిన ముంబై ఇండియన్స్ ఆ తర్వాత వరుసగా నాలుగు మ్యాచ్‌లో ఓడింది. గుజరాత్ టైటాన్స్‌తో 99 పరుగుల తేడాతో గెలిచి కమ్‌బ్యాక్ ఇచ్చింది అనుకునేలోపే.. సీఎస్కే, సన్‌రైజర్స్ మీద దారుణ పరాభవాలను మూటగట్టుకుంది. ఇప్పటి వరకు 8 మ్యాచ్‌లు ఆడిన ముంబై కేవలం 2 మ్యాచ్‌లే గెలిచి పాయింట్ల పట్టికలో తొమ్మిదో స్థానానికి పడిపోయింది.

సగం సీజన్ పూర్తవడంతో తొమ్మిదో స్థానానికి పడిపోయిన ముంబై ఇండియన్స్‌కు ఇప్పుడు ప్లే ఆఫ్స్ ఛాన్స్ ఉంటుందా? అన్న ప్రశ్న అందరిలోనూ ఆసక్తి రేపుతోంది. ఇప్పటికీ ముంబై ఇండియన్స్‌కు ప్లే ఆఫ్స్ అవకాశాలు ఉన్నాయి. కాకపోతే ప్రతీ మ్యాచ్ భారీ రన్‌రేట్‌తోనే గెలవాలి. ఇక మిగిలిన ఆరు మ్యాచ్‌లలోనూ ముంబై ఇండియన్స్ తప్పక గెలవాల్సిందే. అంటే ఒకరకంగా చెప్పాలంటే ఇక నుంచి ప్రతి మాచ్ ముంబైకి చావో రేవో అనమాట. ఏ ఒక్క మ్యాచ్ ఓడిపోయినా ఇంటిదారి పట్టడం ఖాయం. ప్రస్తుతానికి టాప్ 4లో ఉన్న పంజాబ్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ ఆరారు విజయాలతో ఉన్నాయి. పంజాబ్ మాత్రం 13 పాయింట్లతో ఉండగా, కొనసాగుతున్నాయి.

# చరిత్ర సృష్టించిన సన్‌రైజర్స్.. వాంఖడేలో ముంబై ఇండియన్స్‌ను ఇలా కొట్టినోడే లేడు

ఐపీఎల్ చరిత్రలో ముంబైపై వాంఖడే స్టేడియంలో భారీ స్కోర్ ఛేదించిన జట్టుగా సన్‌రైజర్స్ హైదరాబాద్ నిలిచింది. ఐపీఎల్ 2026లో భాగంగా వాంఖడే వేదికగా ముంబై ఇండియన్స్ – సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ 243/5 పరుగులు చేసింది. ఈ లక్ష్యాన్ని సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు కేవలం 18.4 ఓవర్లలో ఛేదించి ఘన విజయాన్ని సొంతం చేసుకుంది. వాంఖడేలో ముంబైపై ఇదే అత్యధిక ఛేజింగ్ స్కోర్ కావడం విశేషం. ముంబై ఇండియన్స్ అంటే ఒకప్పుడు దడ.. ఆ జట్టు మీద మ్యాచ్ అంటేనే ప్రత్యర్థి జట్టుకు కాస్త టెన్షన్. ఇక వాంఖడేలో మ్యాచ్ గురించి అస్సలు చెప్పాల్సిన అవసరం లేదు. అయితే అదంతా గతం, ఇప్పుడు అంతా సీన్ రివర్స్. ఇప్పుడు ముంబై వరల్డ్ టాప్ క్లాస్ ప్లేయర్లతో ఉన్నప్పటికీ ఓడించడం చాలా ఈజీగా మారింది. హోం గ్రౌండ్ వాంఖడేలోనూ భారీ స్కోర్ చేసినప్పటికీ ఛేజ్ చేసేస్తున్నారు. ఐపీఎల్ 2026లో భాగంగా సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ ఓటమిపాలయింది. తొలుత బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ 243/5 పరుగుల భారీ స్కోర్ నమోదు చేసింది. 244 టార్గెట్, అదీ వాంఖడేలో అనేప్పటికీ మొదట కష్టమే అనుకున్నారు. కానీ.. సన్‌రైజర్స్ తుఫాన్ బ్యాటింగ్ ముందు 244 లక్ష్యం సైతం గాల్లో కొట్టుకుపోయింది. ఇప్పటి వరకు వాంఖడేలో ముంబైని ఇలా ఓడించిన జట్టు లేదంటే అతిశయోక్తి కాదు. వాంఖడేలో ముంబైపై అత్యధిక ఛేజింగ్ కూడా సన్‌రైజర్స్ హైదరాబాద్ చేసిందే. 2025లో ముంబై ఇండియన్స్‌పై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 221 పరుగులు చేసింది. ఆ ఏడాది 222 టార్గెట్ ఛేజ్ చేయలేక ముంబై ఓడిపోయింది. అయితే ఈ ఏడాది సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ముంబై అందించిన 244 పరుగుల లక్ష్యాన్ని



ఛేదించి నయా రికార్డు నెలకొల్పింది. వాంఖడేలో ఈ రేంజ్ ఓటమితో ముంబై పునాదులు కదులుతున్నాయా అని విశ్లేషకులు అంటున్నారు. ఐపీఎల్ చరిత్రలో టాప్ 5 హైయెస్ట్ టార్గెట్ ఛేజింగ్‌ను పరిశీలిస్తే మూడు సన్‌రైజర్స్ హైదరాబాద్‌వే. ఐపీఎల్ 2026లో ఢిల్లీ క్యాపిటల్స్ మీద పంజాబ్ కింగ్స్ ఛేదించిన 265 టార్గెట్ టాప్ వన్‌లో ఉంది.

## మలేరియాతో పోరాడుతూ షూటింగ్ పూర్తి చేసిన దీపికా.. 16ఏళ్ల నాటి విశేషాలు వెల్లడించిన లారా దత్తా




బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె వృత్తిపట్ల ఉన్న అంకితభావానికి మరో ఉదాహరణ వెలుగులోకి వచ్చింది. 2010లో విడుదలైన హౌస్‌ఫుల్ సినిమా షూటింగ్ సమయంలో ఆమె ఎదుర్కొన్న కష్టాలను సహనటి లారా దత్తా తాజాగా బయటపెట్టడం ఇప్పుడు చర్చనీయాంశమైంది.లారా దత్తా తెలిపిన వివరాల ప్రకారం, ఇటలీలో జరుగుతున్న షూటింగ్ సమయంలో దీపికా పదుకొణె మలేరియా బారిన పడ్డారు. తీవ్రమైన జ్వరంతో, శారీరకంగా బలహీనంగా ఉన్నప్పటికీ సినిమా పనులు ఆగకూడదనే ఉద్దేశంతో ఆమె సెట్స్‌కు హాజరవుతూ తన భాగం షూటింగ్ పూర్తి చేశారు. ఆమెకు విపరీతమైన జ్వరం ఉన్నా, ఒళ్లు వణికిపోతున్నా ఒక్కసారి కూడా అసహనం చూపలేదు. కెమెరా ముందు నిలబడినప్పుడు మాత్రం ఎక్కడా అలసట కనిపించేది కాదు" అని లారా పేర్కొన్నారు. ముఖ్యంగా ఎమోషనల్ సీన్స్ చిత్రీకరణలో కూడా దీపిక తన పూర్తి శక్తిని పెట్టి నటించిందని ఆమె తెలిపారు.

సెట్స్‌లో ఉన్న చిత్రబృందం దీపిక ఆరోగ్య పరిస్థితిని గమనించి వైద్య సదుపాయాలు కల్పించినప్పటికీ, ఆమె విశ్రాంతి తీసుకోవడంపై కన్నా షూటింగ్ పూర్తి చేయడానికే ప్రాధాన్యత ఇచ్చిందని వెల్లడించారు. షాట్‌ల మధ్యలో మందులు వేసుకుని కాస్త విశ్రాంతి తీసుకుని, మళ్లీ కెమెరా ముందు నిలబడేదని చెప్పారు. ఈ సమయంలో అక్షయ్ కుమార్, రితేష్ దేశ్‌ముఖ్ వంటి సహనటులు ఆమెకు పూర్తి మద్దతు ఇచ్చారని లారా గుర్తుచేశారు. అయితే దీపిక చూపిన పట్టుదల మాత్రం అందరినీ ఆశ్చర్యపరిచిందని తెలిపారు. దీపికా పదుకొణె కేవలం అందంతోనే కాదు, క్రమశిక్షణ, పనిపట్ల ఉన్న నిబద్ధతతోనే ఈరోజు గ్లోబల్ స్టార్‌గా ఎదిగిందని లారా ప్రశంసించారు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా తాను ఒప్పుకున్న పనిని పూర్తి చేయాలనే లక్ష్యం ఆమెను ప్రత్యేకంగా నిలబెడుతుందని చెప్పారు.దాదాపు 16 ఏళ్ల క్రితం జరిగిన ఈ సంఘటన, నేటి యువ నటీనటులకు స్ఫూర్తిదాయకమని చెప్పొచ్చు. వెండితెరపై కనిపించే గ్లామర్ వెనుక ఎంత కష్టం దాగి ఉంటుందో ఈ ఘటన మరోసారి గుర్తు చేస్తోంది. ఇక దీపికా పదుకొణె త్వరలో మరోసారి పండంటి బిడ్డకు జన్మనివ్వనుంది. ప్రస్తుతం అల్లు అర్జున్ రాకా చిత్రంతో పాటు పలు క్రేజీ ప్రాజెక్ట్స్‌లో నటిస్తూ అలరిస్తుంది.

## దృశ్యం 3 తెలుగు వెర్షన్‌పై డైరెక్టర్ జీతూజోసెఫ్ గుడ్‌న్యూస్..!

మాలీవుడ్ నుంచి రిలీజై బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలిచిన ప్రాంచైజీల్లో టాప్‌లో ఉంటుంది దృశ్యం జీతూ జోసెఫ్ దర్శకత్వం వహించిన ఈ ప్రాంచైజీ క్రైం థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కగా.. సస్పెన్స్, థ్రిల్లింగ్ అంశాలతో ప్రేక్షకులను సీట్లకు కట్టిపడేస్తుంది. ఇప్పుడు ఈ ప్రాంచైజీలోమరోసారి దృశ్యం 3 కూడా వస్తుందని తెలిసిందే.దృశ్యం ఫస్ట్ పార్ట్ థియేటర్‌లో విడుదలవగా.. రెండో పార్టు ఓటీటీలో విడుదలైంది. రెండు పార్టులను తెరకెక్కించిన ఆశీర్వాద్ సినిమాస్ దశ్యం 3ని కూడా తెరకెక్కిస్తోంది. మలయాళంలో మోహన్ లాల్ , మీనా కాంబోలో వస్తోన్న దృశ్యం 3 మే 21న గ్రాండ్‌గా విడుదల కానుంది. తెలుగులో




వెంకటేశ్, మీనా కాంబోలో రావాల్సిన దృశ్యం 3 సినిమా వెంకీ బిజీ షెడ్యూల్స్ వల్ల తెరకెక్కించడం లేదని ఇప్పటికే వార్తలు వచ్చాయి.అయితే వెంకీ దృశ్యం 3 కోసం ఎదురుచూస్తున్న మూవీ లవర్స్‌కు నిరాశ మిగిలింది. వారి కోసం డైరెక్టర్ జీతూ జోసెఫ్ గుడ్‌న్యూస్ అందించాడు. ఇన్‌స్టాగ్రామ్‌లో చిట్‌చాట్ సెషన్‌లో దృశ్యం 3 మలయాళ వెర్షన్‌తోపాటు మే 21నే తెలుగు, తమిళం, కన్నడ డబ్బింగ్ వెర్షన్లు కూడా విడుదలవుతాయని చెప్పాడు. మొత్తానికి తెలుగు రీమేక్ లేకున్నా డబ్‌డ్ వెర్షన్ వస్తుండటంతో కొంత రిలీఫ్ అవుతున్నారు మూవీ లవర్స్. కాగా హిందీలో అజయ్ దేవ్‌గన్, శ్రియా కాంబోలో దృశ్యం 3 కూడా తెరకెక్కుతు ఒడగా.. ఈ మూవీని 2026 అక్టోబర్ 2న రిలీజ్ చేస్తున్నట్టు ప్రకటించారు మేకర్స్. అంటే ఒరిజినల్ (మలయాళం) వెర్షన్ రిలీజైన 6 నెలల తర్వాత హిందీలో రాబోతుందన్నమాట.

## 'పెద్ది'లో రామ్ చరణ్ మూడో షేడ్ .. కొత్త పోస్టర్‌తో అంచనాలు మరింత పెంచే ప్లాన్ చేస్తున్న బుచ్చిబాబు

మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా తెరకెక్కుతున్న అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం పెద్ది. ఈ మూవీ గురించి వస్తున్న కొత్త అప్డేట్లు సినీ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. దర్శకుడు బుచ్చిబాబు సానా రూపొందిస్తున్న ఈ సినిమా విడుదల తేదీ కోసం అభిమానులు ఎదురుచూస్తుండగా, ఇదే సమయంలో ఓ కొత్త పోస్టర్‌కు సంబంధించిన టాక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇప్పటికే ఈ సినిమాలో రామ్ చరణ్ రెండు విభిన్నమైన షేడ్స్‌లో కనిపించనున్నట్టు సమాచారం. ఒకవైపు క్రికెటర్‌గా, మరోవైపు కుస్తీ ఫైటర్‌గా ఆయన పాత్రలు ఉండనున్నాయని ముందే వెల్లడైంది. ఈ రెండు లుక్స్ అభిమానులకి మంచి కిక్ ఇచ్చిన వేళ, ఇప్పుడు మూడో స్పోర్ట్‌కు సంబంధించిన షేడ్ కూడా ఉండొచ్చన్న ప్రచారం మొదలైంది.


ఈ కొత్త షేడ్‌కు సంబంధించిన పోస్టర్ త్వరలో విడుదల కానుందని, అందులో చరణ్ మరింత భిన్నమైన లుక్‌లో కనిపించనున్నారని టాక్




వినిపిస్తోంది. అయితే ఈ వార్తల్లో ఎంతవరకు నిజం ఉందో అనే విషయంపై చిత్ర యూనిట్ నుంచి ఇంకా అధికారిక స్పష్టత రాలేదు. ఇదిలా ఉండగా, ఈ చిత్రంలో బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. అలాగే జగపతి బాబు, శివ రాజ్‌కుమార్ వంటి ప్రముఖులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. సంగీతాన్ని ఆస్కార్ విజేత ఏ ఆర్ రెహమాన్ అందిస్తుండటం సినిమాపై అంచనాలను మరింత పెంచుతోంది.వృద్ధి సినిమాస్ నిర్మిస్తున్న ఈ చిత్రం భారీ స్థాయిలో రూపొందుతోంది. క్రీడల నేపథ్యంతో పాటు భావోద్వేగాలు, మాస్ ఎలిమెంట్స్ కలగలిపిన కథతో ఈ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉండనుందని టాక్. పెద్ది చిత్రం ఎప్పుడో విడుదల కావలసి ఉండగా, పలు కారణాల వలన వాయిదా పడుతూ వస్తుంది. ఈ మూవీ జూన్ 25న విడుదల కానుందని, ఇటీవల వార్తలు రాగా, ఇప్పుడు ఈ చిత్రం రిలీజ్ మరింత ముందుకు వెళ్లే అవకాశం ఉందని ఇన్‌సైడ్ టాక్. 'పెద్ది' సినిమా నుంచి రాబోయే కొత్త పోస్టర్, మూడో షేడ్‌పై వస్తున్న వార్తలు అభిమానుల్లో మరింత ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. రిలీజ్ డేట్‌పై క్లారిటీ వచ్చే వరకు ఈ రూమర్స్ మరింత వేడెక్కే అవకాశముంది.

## 'కర' రివ్యూ: బ్యాంక్ రాబరీ వెనుక బలమైన ఎమోషన్.. ధనుష్ నటన ఎలా ఉందంటే

వైవిధ్యమైన కథాంశాలను ఎంచుకోవడంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటుడు ధనుష్. 'పోర్ తొళిల్' వంటి సూపర్ హిట్ థ్రిల్లర్‌ను అందించిన దర్శకుడు విఘ్నేష్ రాజా దర్శకత్వంలో ధనుష్ నటించిన తాజా చిత్రం 'కర'. మమితా బైజు కథానాయికగా నటించిన ఈ సైకలాజికల్ యాక్షన్ డ్రామా ఏప్రిల్ 30న తెలుగు, తమిళ భాషల్లో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మరి ఈ సినిమా ప్రేక్షకులను ఏ మేరకు ఆకట్టుకుందో తెలుసుకుందాం.కథ1990ల కాలంలో సాగే ఈ కథలో 'కర స్వామి' (ధనుష్) ఒక పల్లెటూరి దొంగ. తండ్రి కోదండం (కేఎస్ రవికుమార్)తో గొడవపడి ఇంటి నుండి బయటకు వచ్చిన కర.. చిన్న చిన్న దొంగతనాలు చేస్తూ బతుకుతుంటాడు. సొంతంగా హోటల్ పెట్టుకోవాలనే తన ఆశకు బ్యాంకులు లోన్ ఇవ్వకపోవడం, అదే సమయంలో ఊరిలో ఉన్న తన తండ్రి మరణించడం అతడిని తీవ్రంగా కలిచివేస్తాయి. తన తండ్రి మరణానికి, ఊరిలోని రైతుల కష్టాలకు 'పంచవన్ బ్యాంక్' వ్యవహార శైలే కారణమని తెలుసుకున్న కర.. అదే బ్యాంకు శాఖల్లో వరుస రాబరీలకు పాల్పడతాడు.




అసలు కర ఎందుకు బ్యాంకులను టార్గెట్ చేశాడు? డీఎస్పీ భరతన్ (సూరజ్ వెంజర మూడు) అతడిని ఎలా పట్టుకున్నాడు? బ్యాంకు మేనేజర్ ముత్తు సెల్వన్ (జయరామ్) పాత్ర ఏమిటి? అనేదే మిగతా సినిమా. విశ్లేషణ: దర్శకుడు విఘ్నేష్ రాజా ఒక సాధారణ దొంగ కథకు తండ్రీకొడుకుల ఎమోషన్‌ను, రైతుల సమస్యలను జోడించి అద్భుతంగా తెరకెక్కించారు. ముఖ్యంగా 90ల నాటి పల్లెటూరి వాతావరణాన్ని, అప్పట్లో ఉన్న పెట్రోల్ కొరత వంటి అంశాలను నేటి పరిస్థితులకు తగ్గట్లుగా రిలేట్ చేస్తూ చూపడం ఆకట్టుకుంటుంది. ఫస్టాఫ్ అంతా పాత్రల పరిచయం, ఎమోషన్స్‌తో కాస్త నెమ్మదిగా సాగినప్పటికీ.. ఇంటర్వెల్ నుండి కథ వేగం పుంజుకుంటుంది. సెకండాఫ్‌లో వచ్చే బ్యాంక్ రాబరీ సీన్లు, యాక్షన్ ఎపిసోడ్లు సినిమాను రేసీగా మారుస్తాయి. మధ్యతరగతి ప్రజలను బ్యా ంకులు చట్టాల పేరుతో ఎలా ఇబ్బంది పెడతాయో చూపించిన విధానం రైతులకు, సామా న్యులకు బాగా కనెక్ట్ అవుతుంది.నటీనటుల పనితీరు:ధనుష్ మరోసారి తన నట విశ్వరూపాన్ని చూపించారు. ఒక సాధారణ దొంగగా, తండ్రిని కోల్పోయిన కొడుకుగా, వ్యవస్థపై ఎదురుతిరిగిన వీరుడిగా కర స్వామి పాత్రలో లీనమైపోయారు. ముఖ్యంగా ఎమోషనల్ సీన్స్‌లో ఆయన నటన కన్నీళ్లు పెట్టిస్తుంది. మమితా బైజు పాత్ర నిడివి తక్కువైనా ఉన్నంతలో చక్కగా నటించింది. విలనీ షేడ్స్ ఉన్న పాత్రలో జయరామ్, ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్‌గా సూరజ్ వెంజరమూడు తమ అనుభవాన్ని ప్రదర్శించారు. కేఎస్ రవికుమార్ తండ్రి పాత్రలో ఒదిగిపోయారు.సాంకేతిక నిపుణులు:జి.వి. ప్రకాష్ కుమార్ అందించిన నేపథ్య సంగీతం సినిమాకు ప్రధాన బలం. ప్రతి సీన్‌ను తన మ్యూజిక్‌తో ఎలివేట్ చేశారు. తేని ఈశ్వర్ సినిమాటోగ్రఫీ 90ల కాలపు ఫీల్‌ను కళ్ళకు కట్టినట్లు చూపించింది.


## 'ధురంధర్ 2' స్క్రిప్ట్ నాది కాదు.. ఆదిత్య ధర్‌కు బిగ్ రిలీఫ్

బాలీవుడ్ స్టార్ డైరెక్టర్ ఆదిత్య ధర్ తెరకెక్కించిన అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం 'ధురంధర్ 2' బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టించిన సంగతి తెలిసిందే. అయితే గత కొంతకాలంగా ఈ సినిమా చుట్టూ ముసురుకున్న స్క్రిప్ట్ వివాదానికి బాంబే హైకోర్టు తాజాగా బ్రేక్ వేసింది. ఈ సినిమా కథ తనదేనంటూ సోషల్ మీడియాలో, ఇతర వేదికలపై ఆరోపణలు చేసిన ఫిల్మ్ మేకర్ సంతోష్ కుమార్‌పై న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. దర్శకుడి గౌరవానికి భంగం కలిగించేలా ప్రవర్తించడం సరికాదని హెచ్చరించింది. ఈ పరిణామంతో ఆదిత్య ధర్‌కు వ్యతిరేకంగా ఇకపై ఎలాంటి పరువు నష్టం కలిగించే కామెంట్స్ చేయబోనని



సంతోష్ కుమార్ న్యాయస్థానానికి లిఖితపూర్వక హామీ ఇచ్చారు.అసలు ఈ వివాదం ఎక్కడ మొదలైం ది?'ధురంధర్' సినిమా కథ తాను గతంలో రిజిస్టర్ చేసుకున్న 'డి సాహెబ్' అనే కథకు నకలు అని సంతోష్ కుమార్ ఆరోపించారు. అయితే ఆదిత్య ధర్ ఈ వాదనలను తీవ్రంగా ఖండించారు. ఈ నిరాధారమైన ఆరోపణలు తన వృత్తిపరమైన ప్రతిష్ఠను దెబ్బతీస్తున్నాయని.. తనను వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తున్నారని ఆయన న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ ఆరిఫ్ డాక్టర్ సంతోష్ కుమార్ నుంచి 'అండర్‌టేకింగ్' తీసుకున్నారు. భవిష్యత్తులో ఈ అంశంపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే కేవలం చట్టపరమైన మార్గాల్లోనే పోరాడాలని.. బహిరంగంగా దర్శకుడి వ్యక్తిత్వాన్ని కించపరచకూడదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

## సీనియర్ స్టార్‌పై జేడీ సంచలన కామెంట్స్ ...ఆ హీరో తాగి అస్సలు టైమ్‌కి రాడంటూ కామెంట్స్..



తెలుగు సినీ పరిశ్రమలో 'శివ' సినిమాతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటుడు జేడీ చక్రవర్తి చాలా కాలం తర్వాత ఓ పవర్‌ఫుల్ పాత్రతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. తరుణ్ భాస్కర్ హీరోగా, కశ్యప్ శ్రీనివాస్ దర్శకత్వంలో తెరకెక్కిన గాయపడ్డ సింహం సినిమాలో జేడీ కీలక పాత్ర పోషించారు. మే 1, 2026న ఈ సినిమా విడుదలకు సిద్ధమవుతోంది. ఈ చిత్రంలో జేడీ 'బ్రూటల్ ధర్మ' అనే విభిన్నమైన పాత్రలో కనిపిం చనున్నారు. ఈ క్యారెక్టర్‌కు రెండు వేర్వేరు షేడ్స్ ఉంటాయని ఆయన తెలిపారు. ఫస్ట్ హాఫ్‌లో అత్యంత క్రూరమైన విలన్‌గా కనిపించే ఈ పాత్ర, సెకండ్ హాఫ్‌లో పూర్తిస్థాయి కామెడీ వైపు మలుపు తిరిగి ప్రేక్షకులను అలరించనుందని చెప్పారు. "వయలెన్స్ ఎంత ఉన్నా, దాని వెనుక హ్యూమానిటీ కూడా అంతే ఉంటుంది" అని జేడీ వివరించారు.అయితే సినిమా విశేషాల కంటే కూడా జేడీ చేసిన కొన్ని వ్యాఖ్యలు ప్రస్తుతం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారాయి. ఒక సీనియర్ స్టార్ హీరో గురించి ఆయన చేసిన కామెంట్స్ పెద్ద చర్చకు దారితీశాయి. "ఆ హీరో అంటే నాకు ఎంతో గౌరవం ఉం డేది. అందరూ ఆయన్ని గొప్ప వ్యక్తిగా చూస్తారు. కానీ నిజాలు తెలిసిన తర్వాత నేను షాక్ అయ్యాను" అని జేడీ అన్నారు. షూటింగ్ సెట్స్‌కు ఆలస్యంగా రావడం వెనుక కారణం గురించి తెలుసుకున్నప్పుడు తాను ఆశ్చర్యపోయానని తెలిపారు. రాత్రి తాగిన మత్తు దిగలేదని అక్కడి వారు చెప్పడంతో తాను ఆశ్చర్యపోయినట్టు జేడీ తెలిపారు. అంతటి పెద్ద వయసులో కూడా బాధ్యత లేకుండా ప్రవర్తించడం నన్ను విస్తుపోయేలా చేసిందని జేడీ పేర్కొన్నాడు.సదరు హీరో తన భార్యతో కాకుండా, తన గర్ల్‌ఫ్రెండ్‌తో కలిసి ఉంటున్నారని, తెలిసి తాను షాక్ అయినట్టు జేడీ సంచలన నిజాలు వెల్లడించారు. జేడీ చక్రవర్తి చేసిన ఈ వ్యాఖ్యలతో సోషల్ మీడియాలో ఊహాగానాలు మొదలయ్యాయి. ఆయన చెప్పిన హింట్స్ ఆధారంగా ఆ సీనియర్ స్టార్ ఎవరు అనే దానిపై నెటిజన్లు చర్చలు సాగిస్తున్నారు. దీంతో 'గాయపడ్డ సింహం' సినిమాకు విడుదలకు ముందే భారీ పబ్లిసిటీ దక్కింది. మొత్తానికి, సినిమా కథతో పాటు జేడీ వ్యాఖ్యలు కూడా ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచుతున్నాయి.

## ఓటీటీలోకి శర్వానంద్ 'బైకర్'.. స్ట్రీమింగ్ ఎప్పటి నుంచంటే

టాలీవుడ్ యంగ్ హీరో శర్వానంద్ నటించిన లేటెస్ట్ స్పోర్ట్స్ డ్రామా 'బైకర్' ఓటీటీలోకి రాబోతుంది. భారతదేశంలోనే మొట్టమొదటి మోటోక్రాస్ రేసింగ్ నేపథ్యంతో తెరకెక్కిన ఈ చిత్రం, థియేటర్లలో విడుదలైన నెల రోజుల్లోనే డిజిటల్ ప్రేక్షకులను పలకరించబోతోంది. ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ భారీ ధరకు దక్కిం చుకుంది. దీంతో ఈ చిత్రం మే 1 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం తెలిపింది.

కేవలం తెలుగులోనే కాకుండా తమిళం, కన్నడ,



మలయాళ భాషల్లో కూడా ఇది అందుబాటులోకి రానుంది. ఇక హిందీలో ఈ సినిమాను 'శర్వా' అనే టైటిల్‌తో విడుదల చేస్తున్నారు.

అభిలాష్ రెడ్డి దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రంలో శర్వానంద్ సరసన మాళవిక నాయర్ కథానాయికగా నటించగా, సీనియర్ నటుడు రాజశేఖర్ కీలక పాత్రలో కనిపించారు. ఒక ప్రొఫెషనల్ బైక్ రేసర్ తన కెరీర్‌లో ఎదుర్కొనే సవాళ్లు, తండ్రి ఆశయాల కోసం అతను చేసే పోరాటాన్ని ఈ సినిమాలో అద్భుతంగా చూపి ంచారు. థియేటర్లలో మిశ్రమ స్పందన లభించినప్పటికీ,

రేసింగ్ సీక్వెన్స్ మరియు టెక్నికల్ వాల్యూస్ పరంగా సినిమాకు మంచి ప్రశంసలు దక్కాయి.

## 'దూత 2'లో భారీ మార్పులు.. జర్నలిజం నుంచి మెడికల్ మాఫియా వైపు..

ఓటీటీ ప్రపంచంలో డార్క్, రియలిస్టిక్ కథనాలకు పెరుగుతున్న ఆదరణ మధ్య దూత సీజన్ 2పై ఆసక్తి రోజురోజుకీ పెరుగుతోంది. మొదటి సీజన్ జర్నలిజం బ్యాక్‌డ్రాప్‌లో సస్పెన్స్, హారర్ ఎలిమెంట్స్‌తో ప్రేక్షకులను ఆకట్టుకోగా ఈ సిరీస్, ఇప్పుడు పూర్తిగా కొత్త జానర్ వైపు మలుపు తిరగడం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఈసారి మేకర్స్ మెడికల్ మాఫియా వంటి సున్నితమైన అంశాన్ని ఎంచుకోవడం విశేషం. ఆరోగ్య రంగంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలు, మాఫియా నెట్వర్క్‌ను రియ లిస్టిక్‌గా చూపించే ప్రయత్నం చేస్తున్నట్టు సమాచారం. దీంతో సిరీస్ మరింత డార్క్, గ్రిప్పింగ్ నేరేషన్‌తో ప్రేక్షకులను ఆకట్టుకునే అవకాశం ఉంది.ఈ మార్పు వెనుక ప్రధాన బలం దర్శకుడు విక్రమ్ కె. కుమార్ విజన్ అని చెప్పాలి. థ్రిల్లర్ కథనాల్లో తన ప్రత్యేక శైలిని నిరూపించుకున్న ఆయన, సీజన్ 1లో జర్నలిజం ప్రపంచంలోని అంధకార కోణాలను చూపించినట్లే, ఈసారి మెడికల్ రంగంలోని



లోపాలను షాకింగ్ ఎలిమెంట్స్‌తో తెరపైకి తీసుకురానున్నారు. ఇది కేవలం కథలో మార్పు మాత్రమే కాదు, ప్రేక్షకులకు అసహజంగా అనిపించే వాస్తవాలను చూపించే ప్రయత్నంగా భావిస్తున్నారు. ప్రస్తుతం ఓటిటి ప్లాట్‌ఫార్మ్‌లలో ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్స్‌కు భారీ డిమాండ్ ఉంది. రియలిస్టిక్, డార్క్ కంటెంట్‌కు ప్రేక్షకులు ఎక్కువగా ఆకర్షితులవుతున్న నేపథ్యంలో, 'దూత 2' కూడా అదే ట్రెండ్‌ను క్యాష్ చేసుకునేలా రూపొందుతోంది.

ఓటిటి ట్రెండ్ ప్రకారం, హిట్ అయిన సిరీస్‌లకు సీజన్ 2లు తీసుకురావడం సాధారణంగా మారింది. ముఖ్యంగా ప్రైమ్ వీడియో వంటి ప్రముఖ ప్లాట్‌ఫార్మ్‌లలో సక్సెస్ అయిన కంటెంట్‌ను మరింత స్కేల్‌తో కొనసాగించడం మేకర్స్ లక్ష్యంగా కనిపిస్తోంది. 'దూత' మొదటి సీజన్ మంచి రెస్పాన్స్ అందుకోవడంతో, రెండో సీజన్‌పై అంచనాలు సహజంగానే పెరిగాయి.అయితే ఈ అంచనాలు సిరీస్‌పై ఒత్తిడిని కూడా పెంచుతున్నాయి. మొదటి సీజన్ విజయాన్ని నిలబెట్టుకోవడమే కాకుండా, దానిని మించిపోయే కంటెంట్ ఇవ్వాల్సిన బాధ్యత ఇప్పుడు మేకర్స్‌పై ఉంది.ఈ సిరీస్‌లో ప్రధాన పాత్రలో నాగ చైతన్య నటించడం మరో ప్లస్ పాయింట్. ఆయన స్టార్ ఇమేజ్, కథలోని తీవ్రత కలిసి ప్రేక్షకులకు మరింత ఇంటెన్స్ అనుభూతిని అందించే అవకాశముంది.

## రితేష్ రాణా మార్క్ కామెడీ థ్రిల్లర్.. సత్య 'జెట్లీ' నుంచి కొత్త ట్రైలర్

మత్తు వదలరా పార్ట్ 1,2 చిత్రాలతో తన కంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న కమెడియన్ సత్య హీరోగా, విలక్షణ దర్శకుడు రితేష్ రాణా తెరకెక్కించిన తాజా చిత్రం 'జెట్లీ'. ఈ చిత్రం మే 01న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా తాజాగా కొత్త ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. అ ట్రైలర్ చూస్తుంటే కథను మొత్తం ట్రైలర్‌లోనే రివీల్ చేసినట్లు తెలుస్తుంది.సత్య తనదైన టైమింగ్ మరియు మేనరిజమ్స్‌తో పూర్తిస్థాయి హీరోగా మెప్పి ంచబోతున్నాడు. మిస్ యూనివర్స్ ఇండియా 2024




రియా సింఘా ఈ సినిమాతో తెలుగు తెరకు పరిచయం అవుతుండగా, వెన్నెల కిషోర్, వైవా హర్ష మరియు అజయ్ వంటి హేమాహేమీలు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై చెర్రీ నిర్మించిన ఈ చిత్రానికి కాలా భైరవ సంగీతం ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. సెన్సార్ నుంచి ఇప్పటికే సర్టిఫికెట్ అందుకున్న ఈ చిత్రం, సమ్మర్ కానుకగా మే 1, 2026న థియేటర్లలో విడుదలై ప్రేక్ష కులను కడుపుబ్బ నవ్వించడానికి సిద్ధమైంది. స త్య మార్క్ కామెడీ మరియు రితేష్ రాణా స్టైలిష్ టేకింగ్ కలగలిసిన నెలకొన్నాయి.


Printed and Published by Rayaparthi Bhanuprasad on be half Of Telugu galam
H.No: 1-6, Thammadapally-G, Guduru, PO: Thammadapalli 506316 , Jangoan , Telangana State,
Published at VARSHA PRUDHVI PUBLICATIONS & PRINTER GRAPHICS 3-63, Thanedharpalle, Ghanpur Station Mandal, Thanedharpalle 506143 Warangal ,Telangana State,
Rayaparthi Bhanuprasad TGTEL/25/A4366.